



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





సంపుటి : 23 | సంచిక : 282 | ది. 18-1-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు..
# ప్యాకేజీ ప్రకటించిన కేంద్రం



**అమరావతి,జనవరి 17 (వార్తాప్రభ) :** విశాఖ ఉక్కుకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఊపిరులూదింది. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న కర్మాగారాన్ని పునరుజ్జీవింపజేయడానికి ముందుకొచ్చింది. ఇందుకోసం రూ.11, 440 కోట్ల ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్యాకేజీకి గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం ఆమోదముద్ర వేసినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

**ఆర్థిక ప్యాకేజీ తక్షణం అమల్లోకి..** "ఇది భారీ రివైవల్ ప్యాకేజీ. స్టీల్ రంగంలో విశాఖ ఉక్కు ప్రధానమైన సంస్థ. విశాఖ ఉక్కు..పోర్టు ఆధారిత స్టీల్ ప్లాంట్. ఈ పరిశ్రమను ఏళ్ల తరబడి సమస్యలు వేధిస్తున్నాయి. విశాఖ ఉక్కుకు ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీ తక్షణం అమల్లోకి వస్తుంది. త్వరలో రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు ప్రారంభమవుతాయి ఆగస్టు నాటికి 3 బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోకి వస్తాయి. ముడి సరకు సరఫరా కోసం ఎన్ఎండీసీతో చర్చిస్తున్నాం. ఆత్మనిర్భర్ భారత్‌లో విశాఖ ఉక్కు కీలక పాత్ర పోషిస్తుంది. దేశ ఉక్కు అవసరాలు తీర్చడంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ది కీలక పాత్ర. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం, కార్మికులకు శుభాకాంక్షలు" అని అశ్వినీవైష్ణవ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన రోజు నుంచి విశాఖ ఉక్కుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఢిల్లీవెళ్లిన ప్రతిసారి ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిలతో సమావేశమై కర్మాగారం పునరుజ్జీవంపై చర్చలు జరుపుతూ ఉన్నారు. ఇటీవల ప్రధానిని మరోమారు కలిసి విశాఖ ఉక్కుకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలని కోరారు. దీనిపై విభిన్న కోణాల్లో చర్చించిన అనంతరం కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ప్యాకేజీకి ఆమోదం తెలిపింది.

**నష్టాల నుంచి గట్టెక్కించేందుకు..** ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ ఉక్కు కర్మాగారం 2023-24లో రూ.4,848.86 కోట్లు, 2022-23లో రూ.2,858.74 కోట్ల నష్టాన్ని మూటగట్టుకొంది. వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పులు పెరగడం దీనికి ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో స్టీల్ ప్లాంట్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్లాంటును సందర్శించారు. ప్లాంటు నిలదొక్కుకోవడానికి రూ.18 వేల కోట్లు అవసరమని విశాఖ ఎంపీ శ్రీభరత్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కార్మిక సంఘాల నేతలు ఆయనకు విన్నవించారు. ఆ తర్వాత కొన్ని రోజులకే కేంద్ర ఉక్కుశాఖ ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద.. జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరకుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్ల చొప్పున రెండు విడతల్లో సాయం చేసింది.

**సమగ్ర ప్రణాళికతో ముందుకు..** వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పుల భారం, తగినంత ముడిసరకు లేకపోవడం, కోర్టు ఎటాచ్‌మెంట్లు, ఇన్‌సాల్వెన్సీ ప్రొసీడింగ్స్‌తో విశాఖ ఉక్కు కర్మాగారం తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. వీటిని తీర్చడంతోపాటు భవిష్యత్తులో తలెత్తే కష్టాల నుంచి తప్పించడానికి ఒక సమగ్ర ప్రణాళికను తయారు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇదివరకే పార్లమెంటు స్థాయీసంఘానికి చెప్పింది. దానిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆ సంఘం పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో సిఫార్సు చేసింది. దాని ప్రకారమే కేంద్ర ప్రభుత్వం ఈ ప్యాకేజీకి ఆమోదముద్ర వేసినట్లు తెలుస్తోంది.

**విశాఖ ఉక్కుకు ఆంధ్రుల హృదయాల్లో ప్రత్యేక స్థానం : ప్రధాని నరేంద్ర మోడీ..** విశాఖ ఉక్కుకు ఆంధ్రుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంది. రూ.10వేల కోట్లు అందించాలని గురువారం కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నాం. విశాఖ ఉక్కు పరిశ్రమకు ఈక్విటీ మద్దతును అందించాలని నిర్ణయించాం. ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా ఈ సాయం అందిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు.

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం..** విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్యాకేజీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రివైవల్ ప్యాకేజీ కింద కేంద్రం రూ.11,440 కోట్లు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. ప్యాకేజీ కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. నష్టాలను అధిగమించేందుకు, ప్లాంట్ పూర్తి ఉత్పాదనతో లాభాల బాట పట్టేందుకు కేంద్ర ప్యాకేజీ దోహద పడుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు.

## నిషేధిత జాబితా నుంచి తొలగించిన భూములపై అధ్యయనానికి మంత్రుల కమిటీ

- మంత్రి వర్గ సమావేశం వివరాలు విలేకరులకు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి



**అమరావతి,జనవరి 17 (వార్తాప్రభ) :** నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన భూములపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయించిందని రాష్ట్ర గృహ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో కేబినెట్ సమావేశం వివరాలు,నిర్ణయాలు మీడియా పాయింట్ లో విలేకరులకు తెలిపారు. వైకాపా హయాంలో దాదాపు 7 లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీనిపై అధ్యయనం చేసి ఆయా భూములను ఏం చేయాలన్న దానిపై మంత్రుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. వచ్చే కేబినెట్ భేటీలోపు భూముల అవకతవకలపై నివేదిక ఇవ్వాలని ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని సత్యసాయి, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో నిషేధిత జాబితా నుంచి భారీగా భూములు తొలగించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు.



**కేబినెట్ సమావేశంలో ఆమోదించిన అంశాలివే..** ధాన్యం కొనుగోలుకు రూ.700 కోట్లు రుణం తీసుకోవడంపై ఆమోదం ఏపీ మార్క్‌ఫెడ్‌కు ప్రభుత్వ హామీ ప్రతిపాదనకు ఆమోదం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణకు ఆమోదం గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆర్‌టీజీఎస్ ఏర్పాటుకు ఆమోదం తోటపల్లి బ్యారేజీపై మినీ హైడల్ ప్రాజెక్టుల నిర్మాణాలకు ఆమోదం కడప జిల్లా సీకేదిన్నెలో 2,595 ఎకరాల బదిలీకి స్టాంప్ డ్యూటీ మినహాయింపుకు ఆమోదం అభ్యంతరం లేని ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ ప్రతిపాదనలకు ఆమోదం ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు విద్యుత్ టారిఫ్ తగ్గింపు ప్రతిపాదనపై కేబినెట్ ఆమోదం. విద్యుత్ సుంకంలో టారిఫ్‌ల తగ్గింపును మార్చి వరకు పొడిగిస్తూ ఆమోదం 62 నియోజకవర్గాల్లో 63 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి ఆమోదం

**పేదలకు ఇళ్ల స్థలాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి: సీఎం..** వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ప్రారంభంలోనే పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. కేబినెట్ భేటీ అనంతరం పలు రాజకీయ అంశాలపై చంద్రబాబు చర్చించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా పథకాల అమలుకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు చొప్పున ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం, రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు వెంటనే ప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి తెలిపినట్లు పార్థసారది వెల్లడించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- పారదర్శకంగా గ్రామసభల్లో ఇందిరమ్మ లబ్దిదారుల జాబితాలు
- త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,జనవరి 17 (వార్తాప్రభ) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి , రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారంనాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ , హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్,జిహెచ్ ఎం సి కమీషనర్ ఇలంబర్తి, సిఎంఆర్‌వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి జాబితా, నివాస స్థలం లేని వారి జాబితా రెండు జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్‌లో 274 మంది ఇంజనీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర ప్రభుత్వ విభాగాలలో ఇంజనీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు వంటి అంశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా మంత్రిగారు సిఎస్ గారికి సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. విలేజీ రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని ఇందుకోసం విఆర్వో, విఆర్ఎ నుంచి అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించాలని, ఈ పరీక్షకు సంబంధించిన విధివిధానాలను తక్షణమే రూపొందించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అదనంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో సర్వేయర్ల ఎంపికకు కావలసిన ప్రణాళిక తయారు చేయాలని ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

## ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీతో విశాఖ ఉక్కుకు జీవం

- వైసీపీ హయాంలో నిర్లక్ష్యం, ఎన్డీయే హయాంలో అభివృద్ధి
- ప్రధాని, ముఖ్యమంత్రికి ప్రజల తరపున కృతజ్ఞతలు
- విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం సజీవం--మంత్రి కింజరాపు



**అమరావతి,జనవరి 17 (వార్తాప్రభ) :** ఎన్డీయే ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం భారీ ప్యాకేజీ ప్రకటించి విశాఖ ఉక్కుకు జీవం పోసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైసీపీ హయాంలో విశాఖ ఉక్కును నిర్లక్ష్యం చేశారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయకుండా నిలుపుదల చేయడమే కాకుండా భారీ ప్యాకేజీ ప్రకటించడం హర్షణీయమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రెండేళ్లలో విశాఖ స్టీల్ ప్లాంట్ దేశంలోనే నంబర్ వన్‌గా నిలుస్తుందని, స్టీల్‌ప్లాంటును అప్పుల్లో నుంచి బయటకు తేవడమే ప్రథమ కర్తవ్యంగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రూ.11,440 కోట్ల ప్యాకేజీకి నిర్ణయంతో రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం ప్రజల గుండెల్లో ఎప్పటికీ సజీవమే అని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రజలు, ఉత్తరాంధ్ర ప్రజల తరపున ప్రధాని మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అచ్చెన్నాయుడు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్‌పై ఎంక్వయిరీ అథారిటీగా ఆర్పీ సిసోడియా

**అమరావతి, జనవరి 17 (వార్తాప్రభ) :** సీఐడీ మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై విచారణకు అథారిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అథారిటీ కి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా నేతృత్వం వహించనుండగా, విజిలెన్స్ డీజీ హరీష్ కుమార్ గుప్తాను ప్రెజెంటింగ్ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. సాధ్యమైనంత త్వరగా సునీల్ కుమార్‌పై ఉన్న అభియోగాలపై నివేదిక ఇవ్వాలని అథారిటీని ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఐక్యత తోనే యాదవుల అభివృద్ధి సాధ్యం..

- భారత ,భాగవత,పురాణ ఇతిహాసాల్లో యాదవుల ప్రాముఖ్యత తెలుసుకోవాలి.
- ఆంధ్రభోజుడు రాయుల వారి చరిత్ర ప్రతి యాదవుడూ తెలుసుకోవాలి.
- యాదవవంశతిలకం శ్రీకృష్ణదేవరాయలు .
- అఖిల భారత యాదవ మహాసంఘం పొలిటికల్ ఎఫైర్ కమిటీ చైర్మన్ గొరిపర్తి శ్రీనివాస్ యాదవ్



**అవనిగడ్డ,జనవరి 17 (వార్తాప్రభ) :** ఐక్యత తోనే యాదవుల అభివృద్ధి సాధ్యమని అఖిల భారత యాదవ మహాసంఘం పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ గొరిపర్తి శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. సాహితీ సమరాంగణ సార్వభౌమ, ఆంధ్రభోజుడు, ఆముక్తమాల్యద గ్రంథకర్త శ్రీకృష్ణ దేవరాయల 554 వ జయంతి సందర్భంగా అఖిల భారత యాదవ మహాసంఘం నేతలు కృష్ణా జిల్లా ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో చారిత్రక పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న ఆంధ్ర మహావిష్ణువు శ్రీ కాకుళేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆముక్తమాల్యద మండలంలోని తెలుగు వల్లభుడు శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసంఘం పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ గొరిపర్తి శ్రీనివాస్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్య జైత్రయాత్రలో భాగంగా శ్రీకాకుళంలో వేంచేసియున్న శ్రీకాకుళేశ్వర స్వామి వారి ఆలయంలో బసచేసిన శ్రీకృష్ణ దేవరాయల వారికి స్వామివారు స్వప్నంలో సాక్షాత్కరించి ఆముక్తమాల్యద గ్రంథ రచనకు శ్రీకారం చుట్టాలని ఆదేశించగా మరునాడు ఉదయమే రాయల వారు ఆలయ ప్రాంగణంలోని మండపంలో గ్రంథ రచనకు ఉపక్రమించారని , కృష్ణా నదీ లో వరద ఉధృతి కొనసాగడంతో రాయల వారు శ్రీకాకుళేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని మండపంలోనే ఆముక్తమాల్యద గ్రంథ రచన పూర్తిచేసి స్వామివారికి సమర్పించారన్నారు.అముక్త మాల్యద గ్రంథంలో రాయల వారు తెలుగు బాష , ఔన్నత్యాన్ని ప్రాశస్త్యాన్ని ప్రస్తావించి తెలుగు బాష పట్ల తన అవ్యాజమైన అనురక్తిని చాటుకున్నారన్నారు. దివంగత మాజీ జెడ్పీ చైర్మన్ కుక్కల నాగేశ్వరరావు జిల్లా పరిషత్ చైర్మన్గా ఉన్న సమయంలో పలు రంగాల్లో నిష్ణాతులైన అతిరథమహారథుల చేతులమీదుగా , తెలుగు సాంప్రదాయ కళాకారుల అబ్బురపరిచే కళారూపాల ప్రదర్శన మధ్య పూర్తి ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆముక్తమాల్యద మండపంలో తెలుగు వల్లభుడు, సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహప్రతిష్టా మహోత్సవం నభూతో నభవిష్యతి అనే విధంగా జరిగిందని గుర్తు చేసుకున్నారు.అప్పటి జెడ్పీ చైర్మన్ దివంగత నేత కుక్కల నాగేశ్వరరావుతో కలిసి రాయల వారి విగ్రహప్రతిష్టా మహోత్సవంలో భాగస్వామి కావడం, ఘనకీర్తి కలిగిన ఈప్రాంతంలో జన్మించడం అదృష్టంగా భావిస్తున్నానని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు.భారత భాగవత పురాణ ఇతిహాసాల్లో యాదవుల ప్రాముఖ్యతను ప్రతి యాదవుడూ తెలుసుకోవాలన్నారు. యాదవువలు పరిపాలించిన సామ్రాజ్యాలు, కవులు ,చారిత్రక నేపథ్యంపై స్ఫూర్తిదాయకమైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.యాదవవంశతిలకం శ్రీకృష్ణ దేవరాయల వారి జయంతి ఉత్సవాలను యాదవులు జరుపుకోలేని పరిస్థితికి అవగాహనా రాహిత్యం, ఐక్యతా లోపమే కారణమని శ్రీనివాస్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.చారిత్రక పరిజ్ఞానంపై పట్టు లేకపోవడం, ఐక్యత లోపించిన కారణంగా రాయల వారికి ఇతర వర్ణాలవారు తమ వాడిగా ప్రకటించుకుంటున్నారని ఇది యాదవ కులాన్ని కబ్జా చేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఐక్యత తోనే మన మూలాలను కాపాడుకోగలమని, చారిత్రక నేపథ్యమున్న యాదవ కుల ఘనకీర్తిని భవిష్యత్తు తరాలకు అందించి మన ఉనికిని కాపాడుకునేందుకు ప్రతి యాదవుడూ ఐక్యతతో ముందుకు సాగాలని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీర్ల వెంకట సత్యనారాయణ నాని యాదవ్ ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి కొలుసు పార్థసారథి



**ఉయ్యూరు,జనవరి 17 (వార్తాప్రభ) :** రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారి పై జరిగిన ప్రమాదంలో గాయపడిన వారిని మంత్రి వాహనం లో ఆసుపత్రికీ పంపించి తన మానవత్వాన్ని చూపించారు. ఈ రోజు మంత్రి పార్థసారథి నివాసం నుండి బయలుదేరి మంత్రివర్గ సమావేశానికి వెళ్తుండగా పమిడిముక్కల మండలం కనుమూరు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మంత్రి చూసి తన కాన్వాయిని ఆపి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు.వెంటనే తన కాన్వాయి లోని వాహనాన్ని పంపించి హాస్పటిల్ కు తీసుకొని వెళ్ళి వైద్యం చేయించమని తన సిబ్బందిని ఆదేశించారు. వైద్యులతో మాట్లాడి ప్రమాదానికి గురి అయిన వారిని మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయ జయంతోత్సవం




**విజయవాడ సెంట్రల్, జనవరి 17 (వార్తాప్రభ) :** విజయవాడ, సింగ్ నగర్ కృష్ణా హెూటల్ సెంటర్ లో శ్రీ మాధవ కృష్ణ యాదవ రాజుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మరకా శ్రీనివాసరావు యాదవ్ అధ్యక్షతన శ్రీ కృష్ణదేవరాయలు వారి 554 వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధులుగా అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో యాదవ నాయకులు ధానబోయిన వీర వర ప్రసాద్ యాదవ్, డొక్కు సుబ్రహ్మణ్యేశ్వర రావు యాదవ్, నగుళ్ళ నాంచారయ్య యాదవ్, పటాపంచల నరసింహారావు యాదవ్, నమ్మి భాను ప్రకాష్,దానబోయిన పద్మావతి, అంగడాల ఏడుకొండలు, కోలుసు దాసు, పిన్నింటి సతీష్,మెరుగుమాల వెంకట్రామయ్య, అల్లు హరిబాబు తదితరులు పాల్గొన్నారు. భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర కలిగిన శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషకు నిలువెత్తు నిదర్శనమే కాక అనేక సంక్షేమ కార్యక్రమాలతో అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలను ఆకట్టుకున్నారని వక్తలు పేర్కొన్నారు. అటువంటి మహనీయుడు చంద్ర వంశానికి యాదవ జాతికి సంబంధించిన వ్యక్తి కావటం తమ అదృష్టంగా వారు తెలిపారు.

# సూర్యఘర్ కనెక్షన్ల మంజూరులో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం...

- జిల్లాలో రెండు లక్షల గృహాలకు సూర్యఘర్ వెలుగుల లక్ష్యం....
- సూర్య ఘర్ రిజిస్ట్రేషన్ లక్ష్యాలను వారంలోపు పూర్తి చేయండి....
- లక్ష్య సాధనలో పొదుపు సంఘాల మహిళల భాగస్వామ్యం కీలకం....
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.

**విజయవాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** జిల్లాలో ప్రతి ఇంటా సూర్యఘర్ వెలుగులను నింపాలని ఉద్దేశంతో రెండు లక్షలా సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందించేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను వారంరోజులలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా సౌర విద్యుత్ కనెక్షన్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ లోని ఆయన కార్యాలయం నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా జిల్లాలో రెండు లక్షల గృహాలకు సౌర విద్యుత్ కనెక్షన్లు అందించాలనే లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటివరకు 45 వేల మంది సౌర విద్యుత్ కనెక్షన్ కొరకు పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఇందులో 35 వేలు గ్రామీణ ప్రాంతంలో, 10 వేలు పట్టణ ప్రాంతంలో ఉన్నాయన్నారు. పట్టణ ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక



దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం అధిక రాయితినిచ్చి తక్కువ పెట్టుబడితో ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందవచ్చునన్నా విషయాన్ని ప్రజలకు వివరించి లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్ కొరకు ఓసీ, బీసీ వర్గాలకు చెందిన స్వయం సహాయక బృందాలు రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్దిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకులు రుణంగా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికీ పూర్తి రాయితీతో సౌర విద్యుత్ కనెక్షన్స్ పొందే అవకాశం ఉందన్నారు. లక్ష్య సాధనలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు భాగస్వామ్యం కీలకమన్నారు. వారంరోజులలోపు లక్ష్యసాధనకు చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగం పరంగా అన్ని విధాలా సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా www.pm-suryaghar.gov.in ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని.. సమీప సచివాలయం లేదా విద్యుత్ కార్యాలయం వంటివాటిని సంప్రదించి కూడా వారి సహాయంతో రిజిస్ట్రేషన్ చేసుకొనేలా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఏ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు, జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, జిల్లాకు మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# అందరివాడు మన వాసు బాబు



**విస్సన్నపేట,జనవరి 17 (వార్తాప్రభ) :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు చేతుల మీదుగా ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నందు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విజన్ అడ్మినిస్ట్రేషన్ పట్ల ఆకర్షితుడై పుట్రెల గ్రామానికి చెందిన వాసు బాబు రాజకీయ ఆరంగేట్రం చేయడం జరిగింది. ఆనాటి నుండి ఈనాటి ఎన్డీఏ కలయిక వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజా క్షేత్రంలో సీనియర్ నాయకుడుగా విశేష సేవలు అందించడం జరిగింది. తమ పూర్వీకుల నుండి వంశపారంపర్యంగా కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం పుట్రేల మారమ్మ తల్లి అమ్మవారిని మనసా వాచా కర్మణా ఆత్మ ప్రబోధానుసారం అంతఃకరణ శుద్ధిగా పూజించడం జరుగుతుందని వాసు బాబు మీడియా సమావేశంలో చెప్పారు. ముగ్గురమ్మల మూలపుటమ్మ ఆదిపరాశక్తి అవతారమైన మారెమ్మ తల్లి అమ్మవారి దైవ సన్నిధిలో గడపడం అన్న పూజా కార్యక్రమాలు నిర్వహించడం అన్న మరపురాని మరువలేని మహెూన్నతమైన మక్కువ అన్నారు. మండల టిడిపి కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు గ్రామ పార్టీ అధ్యక్షులు దొడ్డ కృష్ణారెడ్డి పలువురు కార్యకర్తలు దైవ సన్నిధిలో నిరంతరం గడపాలని కోరుకునే వాసు బాబుకు ఆ మారెమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు కలుగజేయాలని తామందరం కోరుకుంటున్నట్లు చెప్పారు.

# తెలుగు జాతి మరవని మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు

- 15వ శతాబ్దంలో మార్కాపురం ను సందర్శించి పలు ఆధ్యాత్మిక, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన శ్రీ కృష్ణదేవరాయలు
- అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ క్రమ శిక్షణ సంఘం అధ్యక్షులు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్

**మార్కాపురం,జనవరి 17 (వార్తాప్రభ) :** తెలుగు జాతి మరువని మహనీయుడు దేశభాషలందు తెలుగు లెస్స అని పలికిన శ్రీకృష్ణదేవరాయల యొక్క జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం మార్కాపురం బీసీ భవన్లో నిర్వహించడం జరిగింది.. 15వ శతాబ్దంలో మార్కాపురం ప్రాంతాన్ని సందర్శించిన శ్రీకృష్ణదేవరాయల వారు చెన్నకేశవ ఆలయంలోని మధ్యరంగం మండపాన్ని నిర్మించడంతోపాటు వేణుగోపాల స్వామికి ఆండాలమ్మకు లక్ష్మీనరసింహస్వామికి రంగనాయక స్వామి వార్లకు ఉప ఆలయాలను కూడా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో నిర్మించినటువంటి విషయాన్ని ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ తెలిపారు. చరిత్రకారులు తెలిపిన దాని ప్రకారంగా పై ఆలయాలతో పాటు మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో రామానుజ స్వామి వారి ఆలయం మరియు ఆల్వార్లను కూడా ఏర్పాటు చేశారని తెలియపరిచారు అంతేకాకుండా రాయలవారు ప్రధాన గాలిగోపురం మొదటి అంతస్తును కూడా నిర్మించారని కోనేరు నిర్మాణం కూడా వారి చేతుల మీద జరిగిందని కోనేటికి నాలుగు వైపులా నాలుగు ఆంజనేయ స్వాముల ఆలయాలను కూడా ఏర్పాటు చేశారని వేణుగోపాల స్వామి వారి ఆలయాన్ని కూడా కోనేటి వద్దని ఏర్పాటు చేశారని దక్షిణం వైపున ఉన్నటువంటి ఆంజనేయస్వామి భారీ కాయడై ఉండి మీసాలు కలిగి ఉంటారని పి ఎల్ పి యాదవ్ తెలిపారు.. కోనేటికి నాలుగు వైపులా కూడా నాలుగు ఆంజనేయస్వామి దేవాలయాలు ఏర్పాటు చేయడం వెనక గొప్ప విశేషం ఉందని కూడా చరిత్రకారుల ద్వారా తెలిసిందని ఆయన తెలిపారు అదే విధంగా ఆలయంలో లోపల ఉన్నటువంటి ఆంజనేయస్వామి



ఆలయం ఎదురుగా ఉన్న రెండు విజయ స్తూపాలు కూడా వినుకొండ దుపాడు సీమలను గెలిచినప్పుడు రాయల వారు ఏర్పాటు చేశారని ఆయన తెలియజేశారు.. వీటితోపాటు నాలుగు మాడవీధుల గుండా లక్ష్మీ చెన్నకేశవుని ఊరికింపు కార్యక్రమాలు జరపడం కోసం నాలుగు మండపాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పారువేట కార్యక్రమం నిర్వహించడం కోసం దసరా సంక్రాంతి మండపాలను కూడా ఏర్పాటు చేసినటువంటి ఘనత శ్రీకృష్ణదేవరాలకి దక్కుతుందని పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు.. స్వయంగా శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్తమాల్యాదలో తాను యాదవ్ వంశీయుడినని బహిరంగపరిచారని రాయలవారి యొక్క కీర్తి ప్రతిష్టలు యావత్తు యాదవ వంశానికి ఎంతో గొప్పతనాన్ని చేకూర్చా యని పి ఎల్ పి యాదవ్ కొనియాడారు.. మార్కాపురంలోని ప్రసిద్ధ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో మధ్యరంగం మండపాన్ని, వేణుగోపాలస్వామి ఆండాలమ్మ అమ్మవారు లక్ష్మీనరసింహస్వామి రంగనాయక స్వామి ఉప ఆలయాలను కూడా శ్రీకృష్ణదేవరాయలు నిర్మించారని చరిత్ర చెబుతోంది అదేవిధంగా రామానుజ స్వామి వారి ఆలయము ఆలవారులకు కూడా ప్రత్యేకమైనటువంటి ఆలయాలను ఏర్పాటు చేశారు దీనితో పాటు రాయలవారు ప్రధాన గాలిగోపురం మొదటి అంతస్తులు కూడా నిర్మించాలని చరిత్ర చెబుతుంది మార్కాపురం కోనేటిని గాని చెరువును గాని నిర్మించినటువంటి వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలని పి ఎల్ పి యాదవ్ కొనియాడారు. కోనేటి చుట్టూ నాలుగు ఆంజనేయ స్వామి ఆలయాలు నిర్మించినటువంటి ఘనత కూడా వారికే చెందుతుందని దక్షిణం వైపున ఉన్నటువంటి మీసాల ఆంజనేయ స్వామి భారీ విగ్రహం సూపర్ లను ఆకట్టుకుంటుందని తెలిపారు. నాలుగు మాడవీధులను ఏర్పాటు చేసి నాలుగు మండపాలను కూడా ఏర్పాటు చేసినటువంటి చరిత్ర వారికి ఉన్నదని, వీటితో పాటు పారువేట సందర్భంగా దసరా మండపాన్ని సంక్రాంతి మండపాలను కూడా రాయల వారు ఏర్పాటు చేశారని పి ఎల్ పి యాదవ్ తెలిపారు. 1529లో శ్రీకృష్ణదేవరాయల వారు పరమపదించినట్టుగా చరిత్ర పుస్తకాల ద్వారా తెలుస్తున్నదని కూడా ఆయన తెలిపారు.. బీసీ భవన్ లో నిర్వహించిన శ్రీకృష్ణదేవరాయల వారి యొక్క జన్మదిన వేడుకలలో బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్,వంకేశ్వరం శ్రీనివాస్, అడక రాజగోపాల్ యాదవ్,గుమ్మా రాజగోపాల్యాదవ్,బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ , పిన్నిక చక్రపాణి యాదవ్, బత్తుల అల్లూరి యాదవ్,తాళ్ళ అల్లూరి యాదవ్,బుర్రి బుల్లెట్ శ్రీను యాదవ్ ఒబినబోయిన లక్ష్మీ నారాయన యాదవ్,బాల యాదవ్ పృథ్వీ యాదవ్ ,రాంబాబు ముదిరాజ్ ,నాగం రామకృష్ణ యాదవ్ వెంకటేష్ యాదవ్ అల్లం శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.. రాయలవారి చిత్రపటానికి నివాళులర్పించినారు.

# భక్తుల తో కిటకిట లాడిన తిరుపతమ్మ ఆలయం



**పెనుగంచిప్రోలు,జనవరి 17 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారీ ఆలయం కు గురువారం రాత్రి నుండే వివిధ వాహనాలల్లో భక్తులు చేరుకున్నారు. శుక్రవారం తెల్లవారు జామూనే మునేటి లో తల స్నానా లు ఆచరించి పాల్ల పొంగల్లు పొంగించుకొని పిల్లాపాపలతో శ్రీ తిరుపతమ్మ అమ్మ వారిని దర్శించు కొన్ని వారి మొక్కులు తీర్చు కున్నారు. శుక్రవారం కావడం తో భక్తులు వేల సంఖ్య లో అమ్మవారినిదర్శించుకూన్నారు,భక్తులతో ఆలయం కిటకిట లాడింది. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి. భూపతి రాజు సత్య నాగ కిశోర్ కుమార్. చైర్మన్ జంగాల. శ్రీనివాసరరావు. పర్యవేక్షణ చేశారు.

# మరణించిన తండ్రి నేత్రాలను దానం చేసిన రానా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు





**హనుమాన్ జంక్షన్, జనవరి 17 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కానుమోలు గ్రామానికి చెందిన రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివ రాయల్ తండ్రి గురువారం రాత్రి గుండెపోటుతో మరణించారు. తన తండ్రి భాస్కర రావు (84) నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ విజయవాడ వారికి నేత్రదానం చేశారు. గ్రామ ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాంబశివ రాయల్ ని పరామర్శించి అభినందించారు.

# మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**కంచికచర్ల,జనవరి 17 (వార్తాప్రభ) :** పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని కంచికచర్ల మండలం లో గని అత్కూర్ మరియు కొత్తపేట గ్రామం ల్లో శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఏ.డి.ఏ నందిగామ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ ఐ. కే. శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి కె. విజయ్ కుమార్ గ్రామీణ వ్యవసాయ సహాయకురాలు సాహిత్య రుచి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూసార పరీక్షలు నిర్వహించి మట్టి నమూనాలను సేకరించడంతో పాటు అందుకు అనుగుణంగా రైతులు వినియోగించాల్సి ఎరువులు పై స్పష్టత అవగాహన కల్పిస్తూ దీంతోపాటు ఉద్యానవన పంట సాగులో మెళుకువలను తమ డిపార్ట్మెంట్ పథకాలలో ఈ పంట ఆవశ్యకత ఇంకా పంటల భీమా గురించి వివరించారు.

# శ్రీ అంకమ్మ తల్లి వెండి తాపడం తిరుపతమ్మ వజ్ర కిరీటానికి విరాళాలు



**పెనుగంచిప్రోలు,జనవరి 17 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారిదేవస్థానం వున్న శ్రీ అంకమ్మ తల్లి వెండి తాపడం కు 30 వేల 116/ రూ. విరాళం గా రామిశెట్టి నాగేశ్వరరావు ధర్మపత్ని రాజేశ్వరి, రామిశెట్టి సాంబశివ రావు, అనురాధ లక్ష్మీ భవాని పెనుగంచిప్రోలు వాస్తవ్యులు శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి విరాళంగాఆలయ సహాయ కార్యనిర్వహణధికారి వారికి అందజేయడం జరిగింది. వారికి దేవస్థానం తరుపున దర్శనం కల్పించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది.అలాగే శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి వజ్ర కిరీ టానికి గుంటూరు వాస్తవ్యులు సుంకర నరేష్ 10 వేల 116/ రూ. విరాళం గా శుక్రవారం ఆలయ అధికారులకు అందజేశారు, వారికి ఆలయ ప్రధమ అర్చకులు మర్రే బోయిన, గోపి అమ్మ వారి దర్శనం కల్పించి ఆశీర్వాచనం చేసి శేష వస్త్రాలు తీర్థప్రాసాదాలు అందించడం జరిగింది.

# అందుబాటులో చామంతి పువ్వులు



**విస్సన్నపేట,జనవరి 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సత్తుపల్లి రోడ్డులో సాయి సుధా నర్సరీ నందు చామంతి పువ్వులు మార్కెట్ ధరకు అందిస్తున్నట్లు యజమాని సుధాకర్ మీడియా సమావేశంలో తెలియజేశారు. తెలుపు మరియు పసుపు చామంతులు అందుబాటులో ఉన్నాయని వివాహాది శుభకార్యాలకు నేరుగా కొనుగోలు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు

# శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు..






**పార్వతీపురం,జనవరి 17 (వార్తాప్రభ) :** హింది కాలేజీ సమావేశ మందిరంలో శ్రీకృష్ణదేవరాయల 554 వ జయంతి వేడుకలను శ్రీ గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్, గౌరవ అధ్యక్షులు డా మంచిపల్లి శ్రీరాములు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయులు కాలంలో మంచి పరిపాలన సాగించే వారిని చరిత్ర చెప్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మంచిపల్లి శ్రీనివాసరావు, ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్,(రాజాం )జమ్మ బాబురావు, భయ్యా శ్రీనివాసరావు, డాక్టర్ గోపీనాథ్, పార్థసారథి , పీ అచ్చిబాబు, నక్క వెంకట్ రమణ, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# సీఐ ను కలిసిన దత్తాయి పల్లి యువకులు..



**కేశంపేట,జనవరి 17 (వార్తాప్రభ) :** స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్(సీఐ)నరహరి సార్ ని దత్తాయి పల్లి గ్రామానికి చెందిన యువకులు సంక్రాతి పండుగ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.సీఐ ను కలిసిన వారిలో కానుగుల రవి ముదిరాజ్,మామిడిపల్లి శ్రీపాల్,కాసన్న గారి కృష్ణ,మామిడిపల్లి నర్సింలు ఉన్నారు.

# తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా అవార్డు విజయరతనం ఎంపిక



**కిర్లంపూడి,జనవరి 17 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం తామరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న తిరగటి విజయరత్నం,తెలుగు భాష,తెలుగు సంస్కృతి,తెలుగు వైభవం, తెలుగుకళలు పరిరక్షణ కోసం నిరంతరాయంగా సాహిత్య,సాంస్కృతి, సామాజిక కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ,బుక్ ఆఫ్ రికార్డ్స్,వరల్డ్ రైటర్స్ ఫొరం,వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ ప్రతిభా పురస్కారం సొంతం చేసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.విజయరత్నం సాహిత్య రంగంలో చేస్తున్న విశేష సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక అయ్యారు. ఈనెల 21న విజయవాడలోని కౌతాపూర్ణానంద విలాస్ కళావేదికలో జరిగే అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో విజయ-రత్నం అవార్డును అందుకోనున్నారు. తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి విజయరత్నం ఎంపిక అవ్వడం పట్ల తామరాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ,తోటి ఉపాధ్యాయులతో పాటు యుటిఎఫ్ నాయకులు సూరిశెట్టి వీరబాబు, బాలిన నూకరాజు, ఏవివి రమణ, నాగేశ్వరరావు మండలంలోని పలు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా,భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా చందాపురం దర్గా ఉరుసు మహెూత్సవాలు



**నందిగామ,జనవరి 17 (వార్తాప్రభ) :** హజరత్ సయ్యద్ షా బాలే మస్తాన్ వలి (ర అ)ఏచందాపురం దర్గా 40వ ఉర్సును పురస్కరించుకొని గురువారం సాయంత్రం దర్గా షరీఫ్ వద్ద అధ్యక్షులు షేక్ మస్తాన్ (పితాన్ మేస్త్రి),కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన జరిగింది. శుక్రవారం హజ్రత్ వారి చిరాగఏదీపారాధన ను నందిగామ, చందర్లపాడు, నియోజకవర్గంలోని పలు గ్రామాలలోని భక్తులు కులమతాలుకు అతీతంగా దర్గా షరీఫ్ చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా షరీఫ్ కమిటీ గౌరవ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి షేక్ కరీముల్లా మరియు ఎంఏఎన్ సి కమిటీ సభ్యులు దర్గా షరీఫ్ వద్ద భక్తులకు సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేశారు.

# జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు అశ్విన్, స్వర్ణ లక్ష్మి ఎంపిక



**గన్నవరం,జనవరి 17 (వార్తాప్రభ) :** జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు కేసరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అశ్విన్, స్వర్ణ లక్ష్మి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తోట నరేష్ శుక్రవారం తెలిపారు. మీరు జనవరి 19 నుండి 22వ తేదీ వరకు చతిస్గర్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, పీడి శ్రీదేవిని రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షులు మహేష్ కార్యదర్శి దినేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం క్రీడలను ఆడటం వలన మానసికంగా ఆరోగ్యంగాను శారీరకంగా చాలా దృఢంగా ఉంటారని అన్నారు. ఎంపికైన విద్యార్థులను కేసరపల్లి సర్పంచ్ మౌనిక, పొట్లూరి బసవరావు ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్.ఎస్.ఎస్ ను బ్యాన్ చేయాలి

**ఎన్.ఎస్.యు.ఐ, జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లిఆర్.ఎస్.ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పై దేశద్రోహి కేసు నమోదు చేయాలని శుక్రవారం బస్టాండ్ సెంటర్లో ఎన్.ఎస్.యు.ఐ మరియు యువజన కాంగ్రెస్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అయోధ్యలో రామ మందిరం ప్రతిష్టాపన జరిగిన రోజే భారతదేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చిందని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు ఆర్ఎస్ఎస్ చీఫ్ స్వాతంత్ర పోరాటాన్ని కించపరిచేలా,1947లో దేశానికి స్వాతంత్రం రాలేదంటూ దేశ ప్రజలను అవమానపరిచారని భారతదేశ పతాకాన్ని గౌరవించని ఈ సంస్థ ఉగ్రవాద సంస్థల కంటే చాలా ప్రమాదకరమైనది కాబట్టి అటువంటి సంస్థను భారతదేశంలో బ్యాన్ చేయాలని ఆ సంస్థ అధ్యక్షుడు మోహన్ భగవత్ పై దేశద్రోహి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు

# మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ భద్రాచలం రోడ్డు నందు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కార్మికుల సమస్యలపై పి డబ్ల్యూ ఐ ఆఫీస్ నందు డివిజనల్ ప్రెసిడెంట్ ఎస్.కె ఖాజా బాబా ఆధ్వర్యంలో ధర్నా చేపట్టినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి అన్నారుఉమెన్ ట్రాక్ మెయింటినెర్లను వేరే డిపార్ట్మెంట్ లకు పంపించాలనిట్రాక్ మైంటినర్ల డ్యూటీ రోస్టర్ రెండు స్విఫ్ట్ లుగా ఉండాలనిట్రాక్ మెయిన్ లకు పని భారం తగ్గించాలనిఅన్ని పీ.వే యూనిట్లలో గ్యాంగ్ అట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు కి మెన్ పని భారం తాగించి ఎస్ ఎస్ ఇ /పి వె పోస్టులను డిసెంట్రసెషన్ చేయాలని ఎల్ డి ఈ సి ద్వారా అన్ని డిపార్ట్మెంట్లలో అందరికీ అవకాశం కల్పించాలని అన్నారుగ్రూప్ 'డి' రిక్రూట్మెంట్ అంతా ట్రాక్ మైంటినెర్స్ మాత్రమే అయ్యుండాలిలని ప్రమోషన్ ద్వారా ట్రాక్ మెన్ లకు రూ.4200/ మరియు రూ.4600/ గ్రేడ్ పై పొందే అవకాశం కల్పించాలిలని అన్నారు ఈ డిమాండ్లపై రాబోయే రోజుల్లో సంచాల భవన్ రైల్వే న్యాయం వద్ద ధర్నా చేపట్టడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రామారావు సంపత్ శంకర్ పుల్లయ్య పవన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అందిన 3,053 అర్జీలు

**భారీగా తరలి వచ్చిన ప్రజలు**

**సమస్యలపై వెంటనే స్పందించిన ప్రజావాణి ఇంచార్జి చిన్నారెడ్డి**



**హైదరాబాద్ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3,053 దరఖాస్తులు అందాయి.సమస్యలు తెలిపేందుకు ప్రజలు భారీ ఎత్తున ప్రజా భవన్ కు తరలి వచ్చారు. ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. ఈ దరఖాస్తులలో ఎక్కువ శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చాయి. రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం కూడా దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 111, విద్యుత్ శాఖకు సంబంధించి 100, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 2,691 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 96 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ఆర్ఎంపీలపై దాడులు అర్ధ రహితం

**బిఆర్ఎస్ నాయకుడు చెల్మెడ లక్ష్మీనరసింహారావు**

**వేములవాడ, జనవరి 17: :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీలపై దాడులు చేయడాన్నిబీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు తీవ్రంగా ఖండించారు. వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తుందని, డిఎంహెచ్వో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆర్ఎంపీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన నేతలపై ఎందుకు అధికారులచే, పోలీసులతో దాడులు చేయిస్తున్నారని ప్రశ్నించారు. డిఎంహెచ్ఓను వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాలతో సీజ్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

# పెద్దన్నలా అండగా ఉంటాడనుకున్న పైశాకత్వం చూపి హింసించాడు

● కేసు పెడితే చంపేస్తానన్నాడు ● ఎలా బ్రతుకుతావో చూస్తా అంటున్నాడు ● మహిళా ప్రయివేట్ ఉద్యోగిని ఆవేదన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తాను పనిచేస్తున్న సంస్థ యజమానే తన మీద కన్నేసి కాటేయడమే కాకుండా కుటుంబ సభ్యులపై బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఓ మహిళా ఆరోపిస్తుంది. వివరాల్లోకి వెడితే మహిళపై అత్యాచారం చేసి మానసిక, శారీరక ఇబ్బందులకు గురిచేసి ఇదే విషయంలో పోలీసులు కేసు నమోదు చేసిన తీరు మారని ఓ ప్రభుద్దుడు మళ్ళీ తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నాడంటూ ఓ ఒంటరి మహిళా ఆవేదన వ్యక్తం చేసింది. జిల్లా కేంద్రంలో టాక్స్ కన్సల్టెంట్ అసిస్టెంట్ గా 2018 నుండి ఓ ప్రయివేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నానని ఒంటరి మహిళనైన తనకు అన్నగా అండగా ఉంటానన్న తన యజమానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో నగదుతో పాటుగా తన బంగారం ఇచ్చి మరీ సహాయం చేశానన్నారు. తన వద్ద తీసుకున్న నగదు, బంగారం తిరిగి ఇవ్వకపోగా శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పెట్టడం మొదలుపెట్టి తన కుటుంబ సభ్యులను కూడ వేధించడంతో ఒకానొక దశలో ఆత్మహత్య చేసుకుందామని అనుకున్నానని అన్నారు. కానీ తన జీవితాన్ని నాశనం చేసి తన కష్టార్జితంతో జల్సాలు చేసి తనను అభాసుపాలు చేసిన వ్యక్తికి బుద్ధి చెప్పాలని పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. ఆ కేసులో బెయిల్ తెచ్చుకున్నప్పటికీ తీరు మార్చుకోని ప్రభుద్దుడు కేసు వాపస్ తీసుకోకపోతే చంపేస్తా అంటూ వేధించడంతో దానికి సంబందించిన ఆధారాలతో భద్రాద్రి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా మరో కేసు నమోదు చేశారని ఈ రెండు కేసులు విత్ డ్రా చేసుకోవాలని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టాడన్నారు. ఇవన్నీ కుదరదకపోవడంతో తన సొంత కన్సల్టెంట్ వ్యాపారంలో సహకారం అందించిన పోలీస్ ఉద్యోగిపై కూడ తప్పుడు ప్రచారం చేస్తూ తనను సమాజంలో తలెత్తకుండా చేస్తా అంటూ బెదిరింపులకు గురిచేస్తున్నాడని గతంలో ఇదే విధంగా అతని దగ్గర పని చేస్తున్న మరో యువతిని ఇలాగే వేధిస్తుంటే యువతి కుటుంబసభ్యులు దేహశుద్ధి చేశారని అయినా ఆడవాళ్ళ విషయంలో తీరు మార్చుకోకుండా ఇబ్బంది పెడుతున్న వ్యక్తిపై జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత మహిళా వేడుకుంటుంది. కేసు దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో పూర్తి వివరాలు చెప్పడం లేదని తనకు తెలియకుండా వీడియోలు రికార్డు చేసి సిగ్గు, భయం లేకుండా అదే విషయాన్ని అందరికి ప్రచారం చేస్తున్న సదరు వ్యక్తిపై త్వరలో మహిళా కమిషన్, మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తానని ఆమె తెలిపారు.

# ఫ్యాబ్రికేషన్ కార్మికులకు రావలసిన రెండు నెలల వేతనం ఇప్పించిన -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..

**కుత్బుల్లాపూర్ జనవరి 17 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం ఇండస్ట్రీ ఏరియాలో "భాష్ ఖాన్ ఫ్యాబ్రికేషన్" లో ప్రవీణ్, మున్న, ఇద్దరు కార్మికులు ఫ్యాబ్రికేషన్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాష దగ్గర చేసేవారు కొన్ని అనివార్య కారణాలవల్ల రెండు నెలల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది. మొత్తం "జూన్, జూలై," రెండు నెలల వేతనం 60,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి. భాషను ఇంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు ప్రవీణ్, మున్న తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి.భాష తో పలుమార్లు చర్చించి కార్మికులు ఇద్దరికీ కలిపి మొత్తం రావాల్సిన



వేతనం జూన్, జూలై రెండు నెలల వేతనం, 60,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఫ్యాబ్రికేషన్ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నివాసాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్థల సేకరణ

● మల్కాజిగిరి ఎంఎల్ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి





**మల్కాజిగిరి :జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజిగిరి రైల్వేస్టేషన్ సమీపంలోని గౌతంనగర్ రైల్వే గేట్ వద్ద ఆర్ యు బి నిర్మాణంలో స్థానిక ప్రజల నివాసాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్థల సేకరణ జరుపుతామని ఎంఎల్ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. గజానికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి భూమి సేకరిస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం గౌతంనగర్ రైల్వే గేట్ వద్ద రైల్వే, జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఆర్ యు బి నిర్మాణానికి సేకరించాల్సిన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మాణంలో నిర్వాసితులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వకుండా చూస్తామని మల్కాజిగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మిత ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ స్థానికులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా శాసనసభ్యుని వివరించారు అయితే ఈ ఆర్ యు బి నిర్మాణం వల్ల తమ ఇళ్లు కోల్పోవాల్సి వస్తుందని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా నిర్వాసితులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ఆర్ యు బి నిర్మాణానికి స్థల సేకరణ జరుపుతామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఇన్నాళ్లు కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేసేందుకు తాము రాలేదని, ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి తాము ఆర్ యు బి నిర్మాణానికి పూనుకున్నామని స్పష్టం చేశారు. ఈ నిర్మాణం కోసం రైల్వే, ఎలక్ట్రిసిటీ, మున్సిపాలిటీ తదితర శాఖలకు సంబంధించిన అధికారులతో ఎన్నో సమీక్షా సమావేశాలు నిర్వహించి ఇప్పటికి ఒక కొలిక్కి తీసుకు రాగలిగామని ఆయన వివరించారు. ఎమ్మెల్యే తో పాటు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, రైల్వే ఇంజనీరింగ్, ఎలక్ట్రిసిటీ, జలమండలి, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# కుల సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు- మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ జనవరి 17 (వార్తా ప్రభ ప్రతినిధి) :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలం ఇందుర్తిలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందన్నారు, 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు ,మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని, రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారికి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చున్నారు. పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని, ఇందులో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదన్నారు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే దానిని నమ్మవద్దని సూచించారు. ఇందుర్తి మండల ప్రతిపాదనలు పంపామని, రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పడినప్పుడు ఇందుర్తి మండలం ఏర్పడుతుందన్నారు.

# అర్హులైన వారికి స్థలం కొని ఇల్లు కట్టి ఇవ్వాలి.-ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ జనవరి 17 (వార్తా ప్రభ ప్రతినిధి) .**ఉమ్మడి జిల్లా లో అర్హులై స్థలం లేని వారికి గుర్తించి స్థలం ఇచ్చి ఇల్లు కట్టి ఇవ్వాల్సిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. శుక్రవారం నిర్మల్ జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కార్యక్రమం ప్రణాళిక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క,నాలుగు జిల్లాల కలెక్టర్లు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ ఉమ్మడి ఎమ్మెల్యే జిల్లాకు సంబంధించిన జిల్లా అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిలాబాద్ లోని నెలకొన్న సమస్యలు తోపాటు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయ భరోసా రేషన్ కార్డు తదితర పథకాల అమలుకై పలు సూచనలు చేశారు.వాస్తవానికి లబ్ధిదారునికి ఇల్లు అవసరం ఉంది.ఇంటి స్థలం లేదు..ఒక్కరి కూడా ఇంటి స్థలాలు ఇవ్వలేదని అన్నారు.ప్రభుత్వంప్రతిష్టాత్మకంగాచేపట్టిన ఇళ్ల స్థలాల పంపిణీ పథకం అభాసు పాలు అయ్యే అవకాశం ఉందన్నారు.పేదవాడు ఇండ్ల స్థలాలు కొనుక్కోనే పరిస్థితి లేదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూపాయలు ఐదు నుంచి ఆరు లక్షల పెడితేనే కానీ ప్లాట్లు రావడం లేదన్నారు.వారు ప్లాట్లు కొనలే కొనలేరు.మనం ఇల్లు ఇవ్వలేము..వెనుకబడిన జిల్లాకు మంత్రి ద్వారా ముఖ్యమంత్రి కి ప్రత్యామ్నాయంగా చేసి అర్హులైన వారికి స్థలంతో పాటు ఇండ్లు మంజూరయ్యేలా చూడాలని ఈ సభాముఖంగా కోరడం జరుగుతుందన్నారు...

# హైదరాబాద్

# తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చర్యలు తప్పవు!!

● పీసీసీ, పీసిసి కోసం ఒరిజినల్ డాక్యుమెంట్స్ సమర్పించాలి ● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి/ రామగుండం: జనవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి)**పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ (పీవీసీ), పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్ (పీసిసి) కోసం ఒరిజినల్ డాక్యుమెంట్స్ సమర్పించాలి అని తెలిపారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు శుక్రవారం ప్రకటనలో వివిధ డాక్యుమెంట్ల కోసం తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చర్యలు తప్పవు అని హెచ్చరికలు తెలియజేశారు. విదేశాలలో ఉన్నత చదువుల కోసం, పాస్ పోర్ట్ కోసం, ఉద్యోగం కోసం, వివిధ అవసరాల నిమిత్తం ఆన్లైన్ ద్వారా అప్లై చేసే సమయంలో ఆర్జీదారులు తప్పకుండా ఒరిజినల్ డాక్యుమెంట్స్ మాత్రమే సమర్పించాలి అని, తప్పుడు పత్రాలను సమర్పించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# డీసీసీ అధ్యక్షునికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జనవరి 17 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 126 డివిజన్ జగద్గిరిగుట్ట అధ్యక్షులు గణేష్, యువజన సీనియర్ నాయకులు శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు


**అవగాహన కల్పించిన ఎస్సై రమాదేవి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సుజాతనగర్ ఎస్సై రమాదేవి సిబ్బంది తో కలిసి స్కూల్ పిల్లలతో వినూత్నంగా సెంటర్ లో వాహనదారులకు యువకులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరిగి అమూల్యమైన జీవితాలను కోల్పోవాల్సి వస్తుందని ఆటోలో పరిమితి మించి ఎక్కించుకోవద్దని తెలిపారు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి , స్పీడ్ కంట్రోల్ చేయడానికి ఆర్ ఆర్ అండ్ బి డెవలప్మెంట్ వారితో సంప్రదించి సుజాతనగర్ సెంటర్ లో రంబుల్ స్ట్రిప్స్ బ్రేకర్స్ వేయించడం అన్నారు

# ముగిసిన బజార్ మేళా

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**శేరిలింగంపల్లి,జనవరి 17 (వార్తాప్రభ) :**మాదాపూర్ లోని శిల్పారామం లో గాంధీ శిల్ప బజార్ మేళ ఈరోజు తో ముగిసింది.గత పది రోజుల నుండి శిల్పారామం లో నిర్వహిస్తున్న మేళ సందర్శకుల నుండి మంచి స్పందన వచ్చింది.నేహా సింగ్ వారి శిష్య బృందం జానపద నృత్యాలతో అలరించారు.కో లాటం, బిహు, లంబాడి, ఓయిలాట్టం, ఉత్తరాఖండ్ జానపద నృత్యం,సం బల్పూ రి, భాంగ్రా, కావడి చిందు అంశాలను అనన్య,గుణ శ్రీ,జోషిత,హిరణ్మయి ,జాహ్నవి,అముక్త, లాస్య, సంహిత,వాణి ,శ్రీలత, మౌనిక,అనిత,నైనా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# ఎడిటోరియల్


## విశాఖ ఉక్కుకు సంక్రాంతి పండుగ తెచ్చిన మోడీ

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం అవుతుందని అంతా అనుకున్నారు. నాలుగేళ్ళుగా స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అంతా ఉద్యమిస్తున్నారు. విశాఖ ఉక్కు ఏమైపోతుందో అన్న ఆందోళన సర్వత్రా వ్యాపిస్తున్న వేళ కేంద్రం భారీ ఆర్థిక ప్యాకేజిని ప్రకటించింది. దీంతో విశాఖ ఉక్కు కర్మాగారానికి అతి పెద్ద సంక్రాంతి పండుగ వచ్చినట్లు అయింది. ఏకంగా 11 వేల 440 కోట్ల రూపాయల ఆర్థిక ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. విశాఖ ఉక్కు కర్మాగారం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్న వేళ ఊపిరి పోసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం ఈ భారీ ప్యాకేజీని ఆమోదముద్ర వేసింది. ఈ ప్యాకేజీతో విశాఖ ఉక్కు మొత్తం నష్టాల నుంచి తేరుకుని లాభాల బాట పట్టేందుకు అవకాశం ఉంటుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రైవేటీకరణ అన్నది కేంద్రం 2021 జనవరి చివరిలో ప్రకటించింది. దాంతో నాటి నుంచి నాలుగేళ్ళుగా విశాఖ ఉక్కు ప్రైవేట్ బలిపీఠం మీద నిలబడి ఉంది. దానికి తోడు అన్నట్లుగా విశాఖ స్టీల్ లో ఉన్న సిబ్బందిని తగ్గించడం పదవీ విరమణ చేసిన వారి ప్లేస్ లో కొత్త వారిని నియమించక పోవడంతో పాటుగా కొన్ని విభాగాలు కూడా మూసివేయాలని చూడడంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఖాయం అయింది అని అంతా భావించారు. అయితే విశాఖ స్టీల్ ప్లాంట్ కి నష్టాలు వచ్చాయని చెబుతూ ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నట్లుగా కేంద్ర పెద్దలు చెబుతున్నారు. కానీ నిజానికి స్టీల్ ప్లాంట్ నష్టాలకు కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణం అని ఉక్కు కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించినట్లు అయితే లాభాల బాటలో నడుస్తుందని వారు పదే పదే చెబుతున్నారు. అంతే కాకుండా వర్కింగ్ కేపిటల్ కోసం భారీ ఆర్థిక ప్యాకేజిని ప్రకటించాలని కూడా డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఇపుడు కేంద్రం దాని మీద సానుకూలంగా స్పందించింది. దాంతో విశాఖ ఉక్కుకు మంచి రోజులు వచ్చాయని అంతా సంబరపడుతున్నారు. అదే సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని కూటమి నేతలు అంతా ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఎన్నికల వేళ విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రైవేటీకరణ జరగనీయమని టీడీపీ భారీ హామీ ఇచ్చింది. ఇపుడు కేంద్రంలో కేబినెట్ మంత్రిగా కీలక హోదాలో ఉన్న రామ్మోహన్ నాయుడు ఈ విషయం మీద కేంద్ర పెద్దలతో సాగించిన మంతనాలు చేసిన ప్రయత్నాలకు ఇది సరైన ఫలితంగా వచ్చిందని అంటున్నారు. మరో వైపు చూస్తే కేంద్ర ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు తీవ్ర ఒత్తిడి తీసుకుని వచ్చారని దాని వల్లనే కేంద్రం స్టీల్ ప్లాంట్ కి భారీ ప్యాకేజ్ ప్రకటించిందని అంటున్నారు. చంద్రబాబు నాయుడు అయితే స్టీల్ ప్లాంట్ కి ఇది చారిత్రాత్మక సందర్భం అని చెప్పుకొచ్చారు. అంతే కాదు ఏపీకి గర్వకారణం అని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్టీల్ ప్లాంట్ కేవలం కర్మాగారం కాదని ఎంతోమంది త్యాగానికి ప్రతిరూపమని బాబు అన్నారు. ఆంధ్రుల గుండెలలో విశాఖ స్టీల్ ప్లాంట్ కి ప్రత్యేక స్థానం ఉందని కూడా బాబు చెప్పుకొచ్చారు మరో వైపు స్టీల్ ప్లాంట్ కి భారీ ప్యాకేజ్ ప్రకటించడం పట్ల కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఊపిరి పోసేలా రివైవల్ ప్యాకేజీ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీ గారికి కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు. నష్టాలను అధిగమించి, ప్లాంట్ పూర్తి స్థాయి ఉత్పాదనతో లాభాల బాట పెట్టేందుకు ఈ సాయం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల ఎన్డీయే ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం అంటూ ఆయన ట్వీట్ చేశారు. ఏది ఏమైనా విశాఖ వచ్చిన కేవలం పది రోజుల వ్యవధిలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్టీల్ ప్లాంట్ కి భారీ ప్యాకేజీ ప్రకటించి తన అభిమానాన్ని చాటుకున్నారని బీజేపీ నేతలు అంటున్నారు.

## దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

**బుక్కరాయ సముద్రం జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రామాల్లో దోమల నివారణకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా మలేరియా అధికారి శుక్రవారం ఓబులు కోరారు. బుక్కరాయ సముద్రం మండలం గోవిందంపల్లిలో జరిగిన డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పరిసరాలు పరిశుభ్రత పాటిస్తే అంటు వ్యాధులు దూరం అవుతాయని వెల్లడించారు.

## నలుగురికి సాయపడతా!



కంటి మీద కునుకునై
జంటితేనె ధారనై
నలుగురికి సాయపడతా!
చంటి పాప నవ్వునై
మల్లెలోని తావినై
పల్లెలోని సొరునై
నలుగురికి సాయపడతా!
వల్లివంటి మనసునై
ముద్దబంతి పూవునై
శుద్ధమైన జలమునై
నలుగురికి సాయపడతా!
పెద్ద వారి వాక్కునై
మువ్వలోని నాదమై
బువ్వలోని బలమునై
నలుగురికి సాయపడతా!
దివ్వెలోని కాంతినై
కుక్కలోని నమ్మకమై
చుక్కలోని సొగసునై
నలుగురికి సాయపడతా!
మొక్కలోని ప్రగతినై
బుర్రలోని తెలివినై
ఎర్ర రంగు త్యాగమై
నలుగురికి సాయపడతా!
మర్రి చెట్టు నీడనై

**గద్వాల సోమన్న,**
9966414680

# ప్రజల భాగస్వామ్యంతో ప్రమాదాలను నివారిద్దాం..

- సమిష్టి కృషితో ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం..
- రహదారి భద్రతా మాసోత్సవాలలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి
- అధికారుల పిలుపులు బాగానే ఉన్నాయి
- రోడ్డు భద్రతా...రోడ్డు ప్రయాణికుల భద్రతా.. అధికారులూ స్పష్టత ఇవ్వండి
- సంక్షేమ పథకాలు అన్ని పేర్లూ మార్పులు చేర్పులు జరుగుతున్నాయి
- ఈ రోడ్డు భద్రతా మాసోత్సవాలని రోడ్డు ప్రయాణికుల భద్రతా మాసోత్సవాలుగా పేరు మార్పు చెయ్యండి

(యేమినేని వెంకట రమణ)



**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ పి. రాజశేఖర్ బాబు. రవాణా శాఖ అధికారులు అందరూ ముక్తి కంఠంతో రోడ్డు భద్రతా మాసోత్సవాలని సమిష్టి కృషితో జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. అంతా బాగానే ఉంది. పాత చింతకాయల పచ్చడి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది జగమెరిగిన సత్యమే... కానీ అలాగే బూజు పట్టిన పచ్చడి ఎవ్వరూ తినరు. ఎంతో కాలంగా వస్తున్న ఆనవాయితీని మార్చాలనే విషయాన్ని అధికారులు గుర్తు పెట్టుకోవాలి. ప్రమాదాల నివారణలోప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని సమిష్టి కృషితోప్రజలలో అవగాహన కల్పించి ప్రమాదరహిత జిల్లాగాతీర్చిదిద్దు దామని రహదారి భద్రతా మాసోత్సవాలలో ప్రజలనుపెద్దఎత్తున భాగస్వాములను చేసేందుకు కృషిచేయాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ పి. రాజశేఖర్‌బాబులు తెలిపారు. రవాణాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేది నుండి నెల రోజుల పాటు జిల్లాలో నిర్వహించనున్నరహదారి భద్రత మాసోత్సవాల ప్రచార సామాగ్రి అయినపోస్టర్లు, కరపత్రాలు, బుక్ లెట్స్ బ్యానెర్లను గురువారంనగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ పి. రాజశేఖర్‌బాబు, డీటీసీ ఎ. మోహన్ లు విడుదల చేసిన విషయం తెల్సిందే. ప్రతి ఏడాది కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోదేశవ్యాప్తంగా రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహించడంజరుగుతుంది. మాసోత్సవాలు ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్‌డేటాబేస్ (ఐఏఆర్డీ) యాప్ ద్వారా రవాణా, పోలీస్, వైద్యఆరోగ్య శాఖలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు తదితరభాగస్వామ్య పక్షాలు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సరైనవిధంగా నమోదు చేయడం ద్వారా ప్రమాదాల నివారణకుచర్యలు తీసుకుంటున్నామన్నామని. ప్రమాద బాధితులనుకాపాడేందుకు కృషిచేసిన వారికిమాటజిప్రోత్సాహకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నామని అధికారులు చెబుతున్నారు. రహదారి భద్రతపై ప్రజలను చైతన్యం చేయడంలో యువత,ఎన్జీవోలు తదితరులు వినూత్న జాగృతి కార్యక్రమాలునిర్వహించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రమాదాల నివారణకుప్రజలలో పూర్తి అవగాహన కల్పించేలా మాసోత్సవాలునిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నగర పోలీస్ కమీషనర్ పి.రాజశేఖర్ బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకుపోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధలను పాటించని వారిపై చట్టరీత్య చర్యలుతీసుకుంటున్నామన్నారు, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపే వారిపై కేసులను నమోదు చేస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదలలో కీలకమైన మద్యం సేవించి వాహనాలునడపడం డ్రైవింగ్ సమయంలో ఫోన్ మాట్లాడటం పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్‌జంపింగ్ లకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆన్లైన్ ద్వారా కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా అనేక చర్యలు చేపట్టినప్పటికి ప్రమాదాల నివారణలోప్రజలకు అవగాహన కల్పించి వారిని భాగస్వాములనుచేసినప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. నెల రోజుల పాటురహదారి భద్రతా మాసోత్సవాలలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగాపాల్గొని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలనిరాజశేఖర్ బాబు పిలిపు నిచ్చారు. జిల్లా రవాణా శాఖ అధికారిఎ. మోహన్ మాట్లాడుతూ 16వ తేది నుండి ఫిబ్రవరి 15 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. అధికార యంత్రాంగం తీసుకొనే చర్యలు అభినందనియమే..కానీ రాష్ట్రంలో ఏ రోడ్డు బాగుందో అధికారులు చెప్పగలరా.? అస్సలు భద్రత కావాల్సిందిరోడ్డుకు భద్రతా...? రోడ్డు ప్రయాణికులు భద్రతా..? అధికారులూ లోతుగా అధ్యయనం చేయాలి. పేరు మార్పు చేయాలి ""రోడ్డు భద్రతా" స్థానంలో ""రోడ్డు ప్రయాణీకులు భద్రతా మాసోత్సవాలని""" మార్చాలి. ఐతే గత 23 ఏళ్లుగా స్వచ్ఛంద సేవా సంస్థ సేవకులు వాలేంటరీ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఎకనోమిక్ డెవలప్మెంట్ యూనిట్( వీడు) ఫౌండర్, డైరెక్టర్ ఎమ్ వాసు కూడా ఈ రోడ్డు భద్రతా కార్యక్రమాల పేరును మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రెండో వార్డ్ సచివాలయం ఎదుట కామన్ మెన్ ధర్నా

**ఒకే ఇంటి పై ఉన్న నాలుగు పన్నులు రద్దు చేయాలని విజ్ఞప్తి**
**బాధితుడి పై వాగ్వాదంకు దిగిన సచివాలయ సిబ్బంది**




**మచిలిపట్నం జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఒకే ఇంటి పై నాలుగు డోర్ నెంబర్లకు ఇంటి పన్ను వసూలు చేస్తున్న రెండో డివిజన్ సచివాలయం అడ్మిన్ పై నిరసనగా మాచవరం రెండో వార్డ్ సచివాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేస్తున్న మాచవరం కు చెందిన సాంబశివరావు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా మంచి నీటి పంపు కలెక్షన్ తొలగిస్తానంటూ బెదిరింపులకు పాల్పడి ఇబ్బంది పెడుతున్నాడని వాపోయిన సాంబశివరావు. బాధితులు తెలిపిన కథనం ప్రకారం మాచవరంలో నివాసం ఉంటున్న సాంబశివరావు అనే వ్యక్తికి గత నాలుగు సంవత్సరాలుగా ఒకే ఇంటిపై నాలుగు ఇంటి పన్నులు వస్తున్నాయని ,ఎన్నిసార్లు సచివాలయం చుట్టూ తిరిగి ఫిర్యాదు చేసి మొరపెట్టుకున్న ఫలితం లేదు అన్నాడు. పైగా సచివాలయం కు వెళ్లిన ప్రతిసారి ఇంటి పన్ను వసూలు చేసి డబ్బులు కట్టించుకుంటున్నారు తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని బాధితుడు వాపోయాడు. అయితే ఒకే డోర్ నెంబర్ పై వస్తున్న నాలుగు ఇంటి పన్నులు రద్దు చేస్తేనే ఇంటి పన్ను చెల్లిస్తానని తెగేసి చెప్పడంతో రెండో వార్డ్ సచివాలయం అడ్మిన్ వాటర్ పంపు కనెక్షన్ కట్ చేస్తానని బెదిరింపులకు పాల్పడి దురుసుగా ప్రవర్తిస్తున్నాడు అంటూ దీనికి నిరసనగా దిక్కుతోచని పరిస్థితిలో ఫిర్యాదు పై తకు చర్యలు తీసుకోవాలని రెండో వార్డ్ సచివాలయం ముందు టెంట్ వేసి ధర్నా చేస్తున్నానని తెలిపారు. కాక బాధితులు ధర్నా నిర్వహిస్తున్న సమయంలో సచివాలయం సిబ్బంది మొత్తం విధులకు దుమ్మా కొట్టి బయట బాధితునీ తో వాగ్వాదం దిగటం చర్చనీయాంశమైంది.

# తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆసుపత్రికి వస్తున్న రోగులకు రక్షణ ఏది

- నిప్పులు కుంపటి నెత్తిన పెట్టుకొని వైద్యం అందిస్తున్న వైద్యులకే దినదినగండం
- పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి గారూ ఈ భయానక స్థితినుండి గట్టెక్కించరూ



**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని షేక్ రాజా సాహెబ్ ప్రసూతి (మినీ జనరల్ ఆసుపత్రి) వైద్య శాల్లో వైద్యం కోసం వస్తున్న రోగులు, వారికి వైద్యం అందిస్తున్న వైద్యులు నెత్తిన నిప్పులు కుంపటి పెట్టుకొని భయం భయంగా కాలం వెళ్లదీస్తున్నారు. ఇక్కడ వైద్యాధికారులు వింత వింత వేధింపులకు ఇది పరాకాష్ట గా చెప్పుకోవాలా.....రోగులు,వైద్యులు ప్రాణాలంటే అధికారులకు చిన్న చూపా అనే అనుమానం కలుగుతోంది. రోగులకు అన్ని రకాలుగా భరోసా ఇస్తూ మేమున్నామని వైద్య సేవలు అందించే వైద్యులకే ప్రాణ రక్షణ కరువైందనేది దంత వైద్యుల కోసం కేటాయించిన రూమే ప్రత్యక్ష ఉదాహరణగా మారిందిని చెప్పవచ్చు. ఇక్కడ పై అధికారులు తానా అంటే తందాన అన్నవారికే అన్నిరకాల సౌకర్యాలు,చెప్పిన పని సహేతుకంగా లేకపోయినా చేయాల్సిందే.... కాదన్నారో ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తారో దంత వైద్య రూమే నిదర్శనంగా మారింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఓ ఉన్నతాధికారి వేధింపులు భరించలేక కొంతమంది సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. అయ్యా పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి గారూ మీరు చొరవ తీసుకొంటే అనారోగ్యంతో బాధపడుతున్న వైద్య సేవలు ధైర్యంగా అందించే పరిస్థితి తీసుకు రావాలని పలువురు రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చెత్త సేకరణలో ఎటువంటి లోపం లేకుండా ఉండాలి

- విజయవాడ నగర పాలక సంస్కరించార్జ్ కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్





**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చెత్త సేకరణలో ఎటువంటి లోపం లేకుండా ఉండాలని, ప్రతిరోజు నిత్యం వ్యర్థ సేకరణ కచ్చితంగా జరుగుతుండాలని, విజయవాడ నగర పాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 21వ డివిజన్, కృష్ణలంక ప్రాంతం మొత్తం పర్యటించి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు నిత్యం వ్యర్థ సేకరణ జరుగుతుండాలని, ఆ వార్డ్ లోని తరచూ గా వ్యర్థాలు వేసే ప్రదేశాలను గుర్తించి, వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని అధికారులను ఆదేశించారు .తదుపరి అదే డివిజన్లో ఏ పి ఎస్ ఆర్ ఎమ్ స్కూల్ వద్ద గల అన్న క్యాంటీన్ పరిశీలించారు. ఆహార నాణ్యత లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, పరిశుభ్రతలో ఎటువంటి లోటు లేకుండా చూసుకోవాలని అన్నారు.

## భారత అమరవీర జవాన్ పెమ్మిరెడ్డి సూర్య ప్రకాశరావు కి ఘన నివాళులు





**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత అమర వీర జవాన్ కీర్తిశేషులు పెమ్మిరెడ్డి సూర్య ప్రకాష్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఘనంగా నివాళులర్పించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని42 వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పెమ్మిరెడ్డి సూర్యప్రకాష్ రావు త్రికోణ పార్కులో కీర్తిశేషులు పెమ్మిరెడ్డి సూర్య ప్రకాష్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం దేశానికి అమర వీరుడు పెమ్మిరెడ్డి అందించిన సేవలు కొనియాడారు. పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ యుద్ధం లో 2002 జనవరి 17 తారీఖున వీర మరణం పొందారు. అతని తల్లిదండ్రులని అతని సేవలను గుర్తించుకొని శుక్రవారం అతని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అందే మేరీ, సీతా చంద్రశేఖర్, యనమల కాళిదాసు, కోడెబోయిన స్రవంతి, తెలుగు యువత యువత నాయకులు కాశీ విశ్వనాథ్, బ్రహ్మారెడ్డి, మీరావలి, పవన్, గజపతి, మువ్వ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాహరోహకుడు రామావత్ చిన్నికృష్ణకు ఎంపి కేశినేని శివనాథ్ అండ



**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత ప్రభుత్వం తనకి ప్రకటించిన ఆర్థిక సాయం అందించకుండా నిర్లక్ష్యం వహించిందని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ ఆర్థిక సాయం ఇప్పించి ప్రోత్సహించాలని పర్వతాహరోహకుడు రామావత్ చిన్నికృష్ణ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను కోరారు. గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం రామావత్ చిన్నికృష్ణ ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసి గత ప్రభుత్వంలో తనకి జరిగిన అన్యాయం వివరించారు. అనంతపురం జిల్లా పామిడి మండలం పాళ్యం తండాకు చెందిన రామావత్ చిన్ని కృష్ణ నాయక్ ఇప్పటి వరకు హిమాలయ పర్వత ప్రాంతంలో రేనాక్ పర్వతాన్ని, జుమ్ముకాశ్మీర్ లో బైసరన్ పర్వతాన్ని, 2018లో దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని, రష్యా లోని ఎల్బరస్ పర్వతాన్ని అధిరోహించినట్లు ఎంపి కేశినేని శివనాథ్ కి తెలిపారు. అలాగే హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ , మల్టీ టాలెంటెడ్ స్పోర్ట్స్ పర్సన్ అవార్డ్ సాధించిన రామావత్ చిన్ని కృష్ణను ఎంపి కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా అభినందించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టి కి ఈ సమస్య ను తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని చెప్పటంతో పాటు అన్ని విధాలుగా అండగా నిలుస్తానని ఎంపి కేశినేని శివనాథ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్చూరి ప్రసాద్, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, టిడిపి నాయకులు అబీద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ఎపి గవర్నమెంట్ ఐ.టి.ఐ.ఎస్ అండ్ డి.ఎల్.టి.సి.ఎస్ స్టాఫ్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపి కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎపి గవర్నమెంట్ ఐ.టి.ఐ.ఎస్ అండ్ డి.ఎల్.టి.సి.ఎస్ స్టాఫ్ అసోసియేషన్ క్యాలెండర్ ను శుక్రవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లాలో ఐ.టి.ఐ కాలేజీలు మరిన్ని ఏర్పాటు చేయాలని స్టేట్ ప్రెసిడెంట్ పుట్టుగుంట రమేష్ బాబు ఆధ్వర్యంలో అసోసియేషన్ నాయకులు ఎంపి కేశినేని శివనాథ్ ను కోరారు. ఎంపి కేశినేని శివనాథ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎమ్.రామారావు, జాయింట్ సెక్రటరీ సతీష్, హరికృష్ణ, సిటీ ప్రెసిడెంట్ మాగంటి రమేష్ బాబు, ఎన్.జి.వో సెక్రటరీ నాగార్జున, కాంట్రాక్ట్ స్టాఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిషోర్ బాబులతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ కుళ్లాయిస్వామి ఆలయానికి రూ. 16. 53 లక్షల ఆదాయం

**నార్పల: జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నార్పల మండలం గూగూడులో వెలసిన శ్రీ కుళ్లాయిస్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీలను ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకేతపురం శోభ ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. హుండీల ద్వారా ఆలయానికి రూ. 16, 53, 160 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల పై ఉక్కు పాదం మోపాలి

## వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్

**విజయవాడ పశ్చిమ జనవరి 17:(వార్తా ప్రభ ప్రతినిధి)** మాదక ద్రవ్యాల వ్యవహారంపై ప్రభుత్వాలు ఉక్కు పాదం మోపాలని, చీకటి వ్యాపారులను కఠినంగా శిక్షించాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ..... మాదకద్రవ్యాల విష వలయంలో చిక్కుకుని విద్యార్థులు, యువత తమ భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలను సరఫరా చేసి ప్రజలను మత్తులో ముంచుతున్న చీకటి వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వాలను కోరారు. యువతను, విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని మాఫియా శక్తులు మాదకద్రవ్యాల వ్యాపారాన్ని విచ్చలవిడిగా కొనసాగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాలయాలకు గంజాయి, చరస్, హెరాయిన్ తదితర మాదకద్రవ్యాలను సరఫరా చేసే మాఫియా, వాటి లింకులపై ప్రభుత్వాలు నిఘా పెట్టాలని ఆకుల శ్రీనివాస్ కోరారు. గంజాయి, చరస్, హెరాయిన్ వంటి ప్రాణాంతక మాదక ద్రవ్యాలు సమాజాన్ని అధోగతి పాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తుమందుల వాడకం వల్ల యువత భవిష్యత్తు అధోగతి పాలవుతోందని, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని పేర్కొన్నారు. అలాగే లిక్కర్ కూడా ఎడాపెడా అందుబాటులో ఉంచకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కేవలం ఈ సంక్రాంతి మూడు రోజుల్లోనే రాష్ట్రంలో 400 కోట్ల రూపాయల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయని పేర్కొన్నారు. గతంలో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో లిక్కర్ పై నిషేధం విధించిన విషయాన్ని ఆకుల శ్రీనివాస్ గుర్తుచేసారు. లిక్కర్ ను పరిమిత స్థాయిలోనే అందుబాటు లో ఉంచడం అవసరమని పేర్కొన్నారు.



## ఇగ్నో కోఆర్డినేటర్ గా ఎం వెంకటేశ్వరరావు నియామకం.



**విజయవాడ పశ్చిమ, జనవరి 17 :- (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రాంగణంలో గల ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ గా ప్రొఫెసర్ ఎం వెంకటేశ్వరరావు ను నియమిస్తూ ఇగ్నో ప్రధాన కేంద్రం న్యూఢిల్లీ నుండి జారీ చేశారు. ఆ ఉత్తర్వులను ఇగ్నో ప్రాంతీయ కేంద్రం విజయవాడ సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ డి ఆర్ శర్మ కోఆర్డినేటర్ గా నియమితులైన ఎం వెంకటేశ్వర రావుకు అందజేశారు. డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు ఇగ్నో అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్గా బాధ్యతలను స్వీకరిస్తూ ఇగ్నో అధ్యయన కేంద్రం కేబీఎన్ కళాశాలలో 1987 నుండి పనిచేస్తుందని, అలాగే దూరవిద్య ద్వారా విద్యను అభ్యసించే విద్యార్థులందరికీ తగిన విద్యార్థి సేవలను సకాలంలో అందజేయనున్నట్లు తెలిపారు. ఎవరైతే ఉన్నత విద్యకు దూరంగా ఉన్నారో వారికి ఉన్నత విద్యను దూరవిద్య ద్వారా చేరువ చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. వెంకటేశ్వరరావు నియామకం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ తూనుగుంట్ల శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణవేణి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాసరావు, ఇగ్నో డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ బాబు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## డబ్బు లేక ఏ ప్రాణం పోకూడదని సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం-ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

### సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 1,75,582 రూపాయల చెక్కును బాధితు కుటుంబ సభ్యులకి అందజేసిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట జనవరి 17 (వార్తప్రభ)**నియోజకవర్గం లో వత్సవాయి మండలం, దేచుపాలెం గ్రామానికి చెందిన షేక్ కరీం సాహెబ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ప్రైవేట్ హాస్పటల్ నందు చికిత్స చేయించుకుని మెడికల్ బిల్స్ ను శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రిఫరెన్స్ లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా. సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 1,75,582 రూపాయల చెక్కును బాధితు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ అవసరానికి డబ్బు లేక ఏ ప్రాణం పోకూడదని సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం అని అన్నారు. అనారోగ్యం బారిన పడి వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదలకు సీఎం సహాయ నిధి నుంచి సత్వరం చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేచుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కనపర్తి పాపారావు, కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, మునగాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు అమిత్ షా పర్యటన సందర్భంగా భారీ బందోబస్తు

### ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు





**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రెండు రోజుల పాటు అనగా నేడు, రేపు 18.19. తేదీల్లో కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నగర పోలీసులు పటిష్టమైన భద్రత చర్యల చేపట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఇతర పోలీసు అధికారులు, ఇతర అన్ని శాఖల అధికారులతో కలిసి హోటల్ నోవాటెల్ ల్లో భద్రతా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సిబ్బందితో మాట్లాడుతూ ........ కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటన నేపథ్యంలో 18 వ తేదీన గన్నవరం విమానాశ్రయంలో దిగి అక్కడ నుండి రోడ్డు మార్గం గుండా విజయవాడ మీదుగా తాడేపల్లి ముఖ్యమంత్రి నివాసం చేరుకుంటారు. అనంతరం నోవాటెల్ కు వచ్చి రాత్రి బస తరువాత మరుసటి రోజు 19.01 తేదీన ఉదయం హోటల్ నోవాటెల్ నుండి కృష్ణ జిల్లా లోని ఎన్.డి.ఆర్.ఎఫ్. నిదం క్యాంపస్ ప్రారంభోత్సవానికి హాజరువుతారు. ఈ నేపథ్యంలో గూడవల్లి నుండి ప్రకాశం బ్యారేజ్ వరకు సుమారు 16 కిలోమీటర్ల మేర రూట్ మరియు ప్రకాశం బ్యారేజ్ నుండి హోటల్ నోవాటేల్ వరకు రూట్ బందోబస్త్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. కావున రూట్ ప్రదేశాలలో మరియు నోవాటేల్ మరియు నోవాటెల్ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, అన్ని శాఖల సమన్వయంతో బందోబస్త్ నిర్వహించాలని, అదేవిధంగా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశిస్తూ చెప్పవలెనని ఎక్కడైనా వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తోపాటు, డి.సి.పి.లు గౌతమీ షాలి, ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి, కృష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్ , సబ్ కలెక్టర్ చైతన్య , ఏ.డి.సి.పి.లు ఎం.రాజారావు , ఎ.వి.ఎల్. ప్రసన్న కుమార్, రెవెన్యూ, మునిసిపల్, ఫైర్, హెల్త్, ఎన్ డి ఆర్ ఎఫ్,ఇతర శాఖల అధికారులు ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్టిగారిపార్కు వద్ద ఆవులు యదేశ్చ సంచారం



**విజయవాడ పశ్చిమ జనవరి 17 (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లో ఆవులు రోడ్డుపై యథేచ్ఛగా సంచరిస్తున్నాయని స్థానికులు తెలిపారు. నగరంలో సంచరిస్తున్న ఆవులను నియంత్రణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు ఆవుల యజమానులకు రూ 10 వేలు జరిమానా విధించిన విషయం తెల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో ఆవులనుఅలాగే రోడ్డుపై వదిలేస్తున్నారు . ఆవులు రోడ్లమీద సంచారం వాహనదారులకు ఇబ్బందికరముగా రోడ్ ప్రమాదాలకు దారితీస్తుంది. దానివలన ఆవులు గాయాల పాలుఅవుతున్నాయి, అంతేగాక వాహనచోదకులు ఇబ్బందులకు గురిఅవుతున్నారు.. దయచేసి ఆవుల యజమానులకు విషయంలో ఆవులు శ్రేయస్సు, మనుషులు శ్రేయస్సు కోసం ఆవుల యజమానులు బాధ్యతగా వ్యవహరించేలాగా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## హెల్మెట్ ధరించడి ..భద్రంగా ఇంటికి చేయండి

### హెల్మెట్ ధరించి ప్రయాణించమని ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పట్టణ ఎస్.ఐ రాజు




**జగ్గయ్యపేట జనవరి 17 (వార్తప్రభ )**పట్టణంఎన్టీఆర్ సర్కిల్ లో ద్విచక్ర వాహనం మీద హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనచోదకులు, యువకులను నిలిపి హెల్మెట్ ధరించమని అవగాహన కల్పిస్తూ పట్టణ ఎస్.ఐ రాజు హితబోధ చేశారు. ఈ వారంలో ఈ ప్రాంతంలో 3ద్విచక్ర వాహన ప్రమాదాలు జరిగాయని ,హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం మీద ప్రయాణం చేసి సురక్షితంగా, భద్రంగా ఇంటికి చేయండి జీవితం చాలా అమూల్యమైనది. అందుకే ద్విచక్ర వాహనం పై ప్రయాణించే ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించమని స్పెషల్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస రావు, పోలీస్ సిబ్బంది, జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కిషోరి వికాసం పై శిక్షణ కార్యక్రమం




**అనుమసముద్రంపేట జనవరి 17 (వార్తాప్రభ)** పేట లోని వెలుగు కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోరి బాలిక వికాసం పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎస్ పేట ఎంపీపీ బోయిళ్ళ పద్మజా రెడ్డి ఎంపీడీవో ప్రసన్న కుమారి ఆత్మకూరు డివిజన్ సిడిపిఓ పి సునీలత ఎంఈఓ డి సాయి ప్రసాద్ ఏపిఎం సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బి పద్మజా రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా కౌమార దశ అందులో వచ్చే మార్పులు ఋతుస్రావం వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ఎంపీడీవో ప్రసన్నకుమారి మాట్లాడుతూ సంపూర్ణ ఆహారం ఆరోగ్యం నాణ్యమైన విద్య లింగ వివక్షత లైంగిక వేధింపుల నుంచి రక్షణ తదితర అంశాలపై వివరించారు. సిడిపిఓ సునీలత మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టుట అక్రమ రవాణా నుండి రక్షణ పొందడానికి ఆత్మ రక్షగా నైపుణ్యాలు పెంపొందించు కోవడం సమాజంలో తన గుర్తింపును పొందుటకు తగిన నైపుణ్యం ఉపాధి కలిగి ఉండాలని తెలిపారు. ఎంఈఓడి సాయి ప్రసాద్ మాట్లాడుతూ బాల్యవివాహేల వలన కలిగే నష్టాలను వివరించారు. బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. నాణ్యమైన విద్య కలిగి ఉండాలని పేర్కొన్నారు. 9 అంశాలపై కిషోరి వికాసం ఆధారపడి ఉందని తెలియజేశారు. శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరూ గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఈ సందర్భంగా భేటీ బచావో బేటి పడావో పలు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు ఎస్ఓసి ప్రశాంతి ఏఎస్ పేట మండల ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి కస్తూరి పి విజయలక్ష్మి హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఎంఎస్కెఎస్ లు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్లపై ఆక్రమణలు తొలగించండి -వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు



**జగ్గయ్యపేట జనవరి 17 (వార్తప్రభ)**మున్సిపాలిటీ పరిధిలోని నెహ్రూ చౌక్ నుండి అమ్మాణి కాలేజీ వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపుల ఉన్న వివిధ వ్యాపారస్తులు రోడ్డు పైకి మెట్లు కట్టి, రోడ్డు పైనే షాపులోని సామన్లు ఉంచి అక్కడ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని ఆక్రమణలు తొలగించి పాదచారులకు మరియు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర రావు

## దుర్గాభవాని ని పరామర్శించిన జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ



**వత్సవాయి జనవరి 17 (వార్తప్రభ)**మండలం కొత్త వేమవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ సానుభూతి పరుడు కోటయ్య కుమార్తె దుర్గభవాని అనారోగ్యం కారణం గా ఖమ్మం ఆరోగ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ హాస్పిటల్ కి చేరుకొని పరామర్శించి వారి తల్లితండ్రులకు ధైర్యం చెప్పి డాక్టర్ ని తన కండిషన్ గురించి అడిగి తెలుసుకొని నాణ్యమైన వైద్యం అందించాలని తెలియజేయడం జరిగింది.

# ఇమ్రాన్‌ఖాన్‌కు మరో ఎదురుదెబ్బ..

## అల్‌ఖాదిర్ కేసులో 14 ఏళ్ల జైలు



ఇస్లామాబాద్ : భూ అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష ఖరారైంది. అల్-ఖాదిర్ ట్రస్ట్‌కు సంబంధించిన భూ అవినీతికేసులో స్థానిక కోర్టు శుక్రవారం ఈ శిక్ష విధించింది. ఇదేకేసులో ఆయన భార్య బుష్రా బీబీకి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తున్నట్లు స్థానిక కోర్టు తెలిపింది. పలు కారణాల రిత్యా మూడుసార్లు తీర్పు వాయిదా పడింది. జనవరి 13న అవినీతి నిరోధక కోర్టు జడ్జి నాసిర్ జావేద్ తీర్పు వెల్లడించారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ఆదిలా జైలులో ఏర్పాటు చేసిన తాత్కాలిక కోర్టులో ఈ తీర్పును జడ్జి ప్రకటించారు. ఇమ్రాన్ ఖాన్ ఎదుర్కొంటున్న ఆర్థిక అవతవకల ఆరోపణల్లో ఇది అతిపెద్ద కేసు. రావల్పిండిలోని గార్రిసన్ సిటీలోని జైలులో అక్రమాస్తుల నిరోధక న్యాయస్థానం ఈ కేసులో తీర్పునిచ్చింది. 2023 ఆగస్ట్ నుండి ఖాన్ ఇదే జైలులో ఉన్నారు.

2023 డిసెంబర్‌లో ఇమ్రాన్‌ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీ సహా మరో ఆరుగురిపై నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో (ఎన్ఎబి) కేసు నమోదు చేసింది. రియల్ఎస్టేట్ వ్యాపారి మాలిక్ రియాజ్ హుస్సేన్‌తో ఒప్పందంలో భాగంగా బ్రిటన్ నేషనల్ క్రైమ్ ఏజన్సీ పాకిస్థాన్‌కు పంపిన 190 మిలియన్ పౌండ్ల (240 మిలియన్ డాలర్లు) మొత్తాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు ప్రజలకు నష్టం కలిగించారని ఆరోపించింది. ఇమ్రాన్‌ఖాన్ అధికారంలో ఉన్నప్పుడు మనీలాండరింగ్‌లో నగదుకు బదులుగా అతని నుండి యూనివర్శిటీ కోసం భూమిని బహుమతిగా స్వీకరించినట్లు ఆరోపించింది. అలాగే సుప్రీంకోర్టు గతంలో రియాజ్ హుసేన్‌కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదులో నుంచి కట్టడానికి అనుమతించారని పేర్కొంది. అయితే ఈ కేసులో మిగిలిన నిందితులందరూ దేశం వెలుపల ఉండంతో ఖాన్, బుష్రా బీబీలపై మాత్రమే విచారణను ఎదుర్కొన్నారు. ఈ ఆరోపణలను ఇమ్రాన్ ఖాన్ ఖండించారు. ఇవి రాజకీయ ప్రేరేపితం, తనను అధికారం నుండి దూరంగా ఉంచేందుకు ప్రతిపక్షాలు చేస్తోన్న కుట్ర అని అన్నారు.

## ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**రాజన్న సిరిసిల్ల, జనవరి 17: (వార్తప్రభ)** ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ చేశారు. స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలన్నారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100, షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.

## బిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలి

### సీపీఐ నాయకుడు కడారి రాములు

**రాజన్న సిరిసిల్ల, జనవరి 17: (వార్తప్రభ** వేములవాడ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వేములవాడ దేవస్థానం దక్షిణ కాశీగా పెరుగాంచిందని, ప్రతి సంవత్సరం కోట్లాదిమంది భక్తులు వస్తారని తెలిపారు.

## మంగోల్లు కి చెందిన వైసిపి నేత అప్పన బోయిన నరసింహారావు ఆకస్మిక మృతి

**వత్సవాయి జనవరి 17 (వార్తప్రభ)**మండలం మంగోల్లు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు అప్పన బోయిన నరసింహారావు అనారోగ్యం కారణంగా మరణించినారు అన్నా విషయాన్ని తెలుసుకొని శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించిన, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లం కిరణ్, జెసిఎస్ కన్వీనర్ సింగాల వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ మెట్ల వెంకటేశ్వర్లు, పొనుకోటి శీను, గొట్టిపాటి సురేష్, మెట్టు ఏడుకొండలు తదితర నివాళులు అర్పించారు.



# గండ్రాయి గ్రామ ప్రధాన కార్యదర్శిగా మాడుగుల చిట్టిబాబు (మార్కు)

**జగ్గయ్యపేట జనవరి 17 (వార్తప్రభ)**నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గండ్రాయి గ్రామ ప్రధాన కార్యదర్శిగా మాడుగుల చిట్టిబాబును (మార్కు) నూతనంగా ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు నేతృత్వంలో నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరావు నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి పత్రాన్ని చిట్టిబాబుకు అందజేశారు.పార్టీకి కష్టపడి పని చేయాలని అన్ని, కార్యకర్తలకు విధాలుగా అండదండగా పార్టీ అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్త, నాయకులు సమిష్టి కృషితో ప్రజల తరఫున పోరాటాలు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు దమ్మాలపాటి సత్యనారాయణ, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షుడు మార్కపుడి గాంధీ, గ్రామ యువజన అధ్యక్షులు కొత్తపల్లి సురేష్, గ్రామ నాయకులు బండి రాజు, మాజీ ఎంపీటీసీ పిల్లి రామారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టేం మనోహర్, ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, గొట్టిపాల సురేష్, తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 97 రేషన్ దుకాణాల డీలర్ల నియామక పరీక్ష ఫలితాలు విడుదల

**ఇబ్రహీంపట్నం, జనవరి 17 (వార్తా ప్రభ ప్రతినిధి):-** విజయవాడ డివిజన్ పరిధిలోని సర్కిల్ - 1, 2, 3 ఇబ్రహీంపట్నం, మైలవరం, జి.కొండూరు మండలాల్లోని 97 రేషన్ దుకాణాల డీలర్ల నియామకానికి రాత పరీక్ష, ఇంటర్వ్యూలను ముగించి శుక్రవారం ఫలితాలు విడుదల చేసినట్లు విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి చైతన్య తెలిపారు. 111 చౌకధరల దుకాణాల డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయగా ఇందులో ఏడు షాపులకు హైకోర్టులో దావా దాఖలు చేశారని చెప్పారు. దీంతో ఏడు షాపులకు దరఖాస్తులు రానందున మొత్తం 14 షాపులను నోటిఫికేషన్ నుంచి మినహాయించినట్లు తెలిపారు. 97 రేషన్ దుకాణాల ఫలితాలు పరిశీలన నిమిత్తం విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయం నోటీసు బోర్డులో ఉంచినట్లు చెప్పారు. వాటిలో ఏడు దుకాణాలకు మళ్లీ రీ నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. దావా దాఖలైన ఏడు రేషన్ దుకాణాలకు డీలర్ల నియామకాన్ని హైకోర్టు ఆదేశాలను అనుసరించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సదరు ఫలితాలపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 18 నుంచి 25వ తేదీలోపు కార్యాలయంలో లిఖితపూర్వకంగా అర్జీ దాఖలు చేయాలని సూచించారు.

# సర్వమానవాళి సేవ భగవంతుని సేవ

● అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ● సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు ● అన్న సంతర్పణకు చేయూత ..





**బాపట్ల, జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సర్వమానవాళి సేవ భగవంతుని సేవతో సమానమని అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ అన్నారు. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం పెదపులుగువారి పాలెంలో శ్రీ వల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల అఖండ పౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో కలిసి అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు విన్నకోట సురేష్కు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ సభ్యులు గోపాలం లక్ష్మీనారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, సీనియర్ నాయకులు కారుమూరి అంజనేష్, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు, అంకిరెడ్డి అనూష్ కుమార్, రామారావు, రాధాకృష్ణ, గంగరాజు, తాతారావుఅంకిరెడ్డి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.టి.సి బస్టాండ్ లో రోడ్డు భద్రతా వారోత్సవాల పై అవగాహన - యంవిఐ యంవియన్ రాజు



**జగ్గయ్యపేట జనవరి 17 (వార్తప్రభ)** జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో గల ఆర్.టి.సి బస్టాండ్ లో గ్రామీణ ప్రయాణీకులకు రోడ్డు భద్రత పట్ల మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు అవగాహన కల్పించారు. అటుగా హెల్మెట్ లేకుండా బైక్ పై వెళ్ళుతున్న వాహనదారుని ఆపి హెల్మెట్ ని అందించి, సురక్షిత ప్రయాణం కోసం, ఆనందకరమైన జీవితం కోసం తప్పక పాటించాలని ఆయన అన్నారు.కారు నడిపే వారు తప్పని సరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని,మద్యం త్రాగి వాహనం నడపకూడదని,చిన్న పిల్లలకు వాహనాలను నడపటానికి ఇవ్వదని,ఆటోలో ఒవర్ లోడ్ ప్రయాణం మంచిది కాదని ఆయన అన్నారు.సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్క వాహనదారులు వాహనాల పేపర్స్,తప్పని సరిగా నడిపే వాహనానికి ఇన్సురెన్స్ మరియు పొల్యూషన్ ఫోర్స్ లోను ఉంచుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యంవిఐ కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ షేక్ ఆలాం,షరత్ చంద్ర, జగ్గయ్యపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు సిహెచ్ భూపతిరావు,జీవన్,ప్రజలు,ప్రయాణీలు,సమాజ సేవకులు పి ప్రభు,వి సురేష్,ఆర్ అప్పారావు,యు రమేష్,యస్.కె బాబు,యన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గండ్రాయి గ్రామ ప్రధాన కార్యదర్శిగా మాడుగుల చిట్టిబాబు (మార్కు)



**జగ్గయ్యపేట జనవరి 17 (వార్తప్రభ)** నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గండ్రాయి గ్రామ ప్రధాన కార్యదర్శిగా మాడుగుల చిట్టిబాబును (మార్కు) నూతనంగా ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు నేతృత్వంలో నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరావు నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి పత్రాన్ని చిట్టిబాబుకు అందజేశారు.పార్టీకి కష్టపడి పని చేయాలని అన్ని, కార్యకర్తలకు విధాలుగా అండదండగా పార్టీ అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్త, నాయకులు సమిష్టి కృషితో ప్రజల తరఫున పోరాటాలు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు దమ్మాలపాటి సత్యనారాయణ, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షుడు మార్కపుడి గాంధీ, గ్రామ యువజన అధ్యక్షులు కొత్తపల్లి సురేష్, గ్రామ నాయకులు బండి రాజు, మాజీ ఎంపీటీసీ పిల్లి రామారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టేం మనోహర్, ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, గొట్టిపాల సురేష్, తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న వడ్లమూడి



**ఉదయగిరి జనవరి 17 వార్తా ప్రభ ప్రతినిధి** ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం పట్ల ఆసక్తి చూపాలని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. అందులో భాగంగా వరికుంటపాడు మండలం వేంపాడు గ్రామపంచాయతీ అశోక్ నగర్ గ్రామం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వడ్లమూడి నాగేంద్ర తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. వడ్లమూడి నాగేంద్ర ను ఉదయగిరి శాసనసభ్యులు శ్రీకాకర్ల సురేష్ ప్రత్యేకంగా అభినందించారు. శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సభ్యత్వంతో ప్రతి కుటుంబానికి 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ లభిస్తుందని, ఇన్సూరెన్స్ తో ప్రతి కుటుంబానికి భరోసా ఇస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు.


# మేనూర్ గ్రామ వారాంతపు సంతలో పర్యటించిన ఎమ్మెల్యే

**కామారెడ్డి,జనవరి 17. వార్తా ప్రభ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా జూకల్ నియోజకవర్గంమేనూర్ గ్రామ వారాంతపు సంతలో పర్యటించి సంతలో కూరగాయలు విక్రయించడానికి వచ్చిన రైతులు మరియు వ్యాపారులతో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ముచ్చటించారు.అంతేకాకుండా వారి దగ్గర కూరగాయలు కొనుగోలు చేశారు.వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే ఒక సామాన్యుడిలా సంతలో పర్యటించి తమ సమస్యలు తెలుసుకొని కూరగాయలు కొనుగోలు చేయడం పట్ల రైతులు, వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు.

## గుడివాడ రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షులుగా సమాజసేవ లో తరిస్తున్న

# మిత్రులు టిఎన్ రాజశేఖర్ కు అభినందనలు







ప్రణాళికా బద్ధంగా వ్యవహరించే రాజశేఖర్ కృష్ణా జిల్లా ఎస్టియూ ఉపాధ్యాయ సంఘానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కూడా. వీరి తల్లిదండ్రులు కూడా ఆదర్శ ఉపాధ్యాయులే. సంజీవరావు మాష్టారు అంటే సౌమ్యులుగా అందరికీ సుపరిచితులే. రాజశేఖర్ తాతగారు ఆంధ్రా యూనివర్సిటీ లో రిజిస్ట్రార్ గా కూడా పనిచేసిన గుర్తు. అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యెర్నేని వెంకటేశ్వరరావు గారి ఇంటి వెనుక స్థలంలో వారి ఇల్లు అని కూడా గుర్తు. ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ వేడుకలను తన అధ్యక్షతన సభ్యులు సహకారంతో రోటరీ క్లబ్ పక్షాన జివి పూర్ణచంద్రరావు హాల్ వద్ద ముందస్తుగా ఘనంగా నిర్వహించి అందరి అభినందనలు అందుకున్నారు రాజశేఖర్. సతీమణి ఎల్ఐసి ఉన్నతాధికారిగా రాణిస్తూ దూరంగా ఉన్నా కూడా కుటుంబాన్ని సమన్వయం చేసుకుంటూ తన రోటరీ క్లబ్ కార్యక్రమాలను అంకిత భావంతో కొనసాగిస్తున్న రాజశేఖర్ స్థితప్రజ్ఞత నాకు చాలా స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. తమ కుమార్తె శ్రీమంతం వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటూ.. అదే ముహూర్తంలో మా కుమార్తె శ్రీకళ వివాహానికి మెరుపులా వచ్చి హాజరైన రాజశేఖర్ స్నేహ స్ఫూర్తి ముచ్చట గొలిపే ఆభరణం. కళాజాత పేరుతో రోటరీ క్లబ్ గుడివాడ పట్టణ స్థాయిలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కళారంగ పోటీలు తిలకించడానికి వారం పైగా రాజేంద్ర నగర్ శివారు రోటరీ ఆడిటోరియంలో ఎంతో ఘనంగా జరిగాయి. కానీ ఆ వెనుక బ్రహ్మచారిగా గడుపుతున్న రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజశేఖర్ తీసిన పరుగులు వ్యక్తిగతంగా చూసిన నాకు సమాజసేవను ఇంత కఠినంగా అమలు చేయాలా అని ఆలోచించినప్పుడు... రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ వంటి ఎంతో స్థాయి, బాధ్యత కల్గిన పెద్ద సంస్థకు మాట ఇచ్చి, పదవిని అధిష్టించినప్పుడు.. చేతిలో లక్షలు ఖర్చు చేయకతప్పని కర్తవ్యం ఎదురు చూస్తున్నప్పుడు... అనుకోకుండా భార్య బదిలీపై దూరంగా వెళ్ళక తప్పనప్పుడు...కుమార్తె శ్రీమంతం పూర్తై పురుడు కి సిద్ధంగా వచ్చి నప్పుడు...ఆ కుమార్తె డాక్టర్ కూడా అవడంతో బేతవోలు ప్రణవాశ్రమంలో బాల కుటీరం విద్యార్థులకు రోటరీ క్లబ్ తరపున తానే దంత వైద్యురాలిగా సేవలు అందించేందుకు తండ్రికి తోడు నిలిచినప్పుడు... భర్త బరువు బాధ్యతలు గ్రహించి దూరంగా ఉన్నా కూడా, తన బాధ్యతలు మరువక ప్రసవానికి సిద్ధంగా ఉన్న కుమార్తె బాగోగులు, భర్త రోటరీ సేవలుకు బాసటగా నిలవడం భార్యగా తన కర్తవ్యాన్ని గుర్తు చేసుకుంటూ సహకరించినప్పుడూ ..ఆదర్శంగా సమాజానికి మేలు చేయాలని తపనపడుతున్న ఓ చదువుకున్న మధ్యతరగతి కుటుంబం క్రమశిక్షణతో కూడిన గట్టి నమ్మకంతో వేస్తున్న అడుగులు చూసినప్పుడు ...ఈ సంక్రాంతి పండుగకు వారికి అభినందనలు తెలపడం నా వంతు మాత్రమే కాదు...మన గుడివాడ ప్రజలు, పెద్దలు, అధికారులు అనధికారులు, ఉపాధ్యాయులు అందరి వంతు అనిపించింది... కాపు సేవా సమితి కార్యక్రమమా... రోటరీ క్లబ్ సేవా కార్యక్రమమా అంటే రోటరీ క్లబ్ అని నిర్ద్వంద్వంగా నిలిచిన మిత్రులు రాజశేఖర్ లో మరో పవన్ కళ్యాణ్ ను చూసిన నాకు సమాజసేవకు గల ప్రాముఖ్యతను గుర్తించిన మిత్రుడు లభించటం అదృష్టం అనిపించింది. అందుకే కలం ఇలా ఈల వేసింది. అన్నీ బాగుంటే పదవులు అనుభవించడం కాదు... ఎన్ని సవాళ్ళు ఎదురైనా చలించక నిలిచే సాహసంతో పదవికి న్యాయం చేసిన వాడే సిసలైన విజేత. నా మిత్రుడు తిరుమలశెట్టి నాగ రాజశేఖర్ ఏ టిఎన్ రాజశేఖర్ తన రోటరీ క్లబ్ సేవలతో ఈ సంవత్సరం ఉత్తమ అధ్యక్షునిగా జిల్లాలో నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది

# లక్ష డప్పులతో మాదిగల ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పుదాం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ





**తొర్రూర్ జనవరి 17 (వార్తా ప్రభ)**మాదిగల ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పే విధంగా లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించబోతున్నామని, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో డప్పు వాయిద్యాల తో అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొని, కృష్ణ మాదిగ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళిత కులాలు వాటి ఉపకులాలు 59 కులాలు ఉండగా వాటిలో 58 కులాలు ఏబిసిడి వర్గీకరణను సమర్థిస్తున్నాయని, ఒకే ఒక మాల సామాజిక వర్గానికి చెందిన దళిత వర్గం మాత్రం వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ఏబిసిడి వర్గీకరణ కోసం మాదిగలు , మాదిగ ఉపకులాలు గత 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి అనేకమంది అమరులైపోయారని, మాదిగల పోరాట స్ఫూర్తి గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కళ్ళు తెరిపించాయని, దానిలో భాగంగా ఏబిసిడి వర్గీకరణను సమర్థిస్తూ, రాష్ట్రపతి ఆమోద ముద్ర కూడా పొందడం జరిగిందని, కానీ దళిత జాతిలో పెట్టుబడిదారీ వ్యవస్థగా ఎదిగిన మాలలు రాష్ట్ర ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం లో, రాజకీయ పలుకుబడిని సంపాదించుకొని, వర్గీకరణను అడ్డుకుంటున్నారని, ఆయన తెలిపారు. దానికి సాక్ష్యం కర్ణాటక రాష్ట్రంలోని సిద్ధరామయ్య ప్రభుత్వంలో మల్లికార్జున కార్గే కుమారుడు మంత్రిగా ఆయన మనవడు గుల్బర్గా ఎంపీగా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మల్లికార్జున కార్గే, పదవులు పొందిన వారు మాల వర్గం సంబంధించిన వారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు వచ్చినట్లయితే, వెంకటస్వామి పెద్దకొడుకు బెల్లంపల్లి ఎమ్మెల్యే ఇంకో కొడుకు చెన్నూరు ఎమ్మెల్యే, ఆయన మనవడు పెద్దపెల్లి ఎంపీగా మూడు పదవులు మాల సామాజిక వర్గానికి చెందిన వారే అని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్డి వర్గాలదే పెత్తనం ఉంటది కానీ, ఒకే కుటుంబంలో మూడు పదవులు పొందే, అవకాశం మాలలకే సాధ్యమవుతుందని, ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్రంలో కూడా 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, ముగ్గురు వ్యక్తులైన సోనియా గాంధీ రాహుల్ గాంధీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, చేతిలో కాంగ్రెస్ అధికార పగ్గాలు ఉండగా, సోనియాగాంధీ ముఖ్య సలహాదారుడు, కొప్పుల రాజు మాల సోదరుడు, రాహుల్ గాంధీ సలహాదారులుగా, రాజశేఖర్ ఐఏఎస్ మాల, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ప్రధాని కార్యాలయంలో కార్యాలయం సెక్రెటరీగా పని చేసిన వ్యక్తి కాంతారావు మాల సోదరుడని, పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేంద్రంలో నడిపించింది మాలలే అని చెప్పడానికి ఇది నిదర్శనం అన్నారు. దాని మూలంగానే ఏబిసిడి వర్గీకరణను గత కొన్నేళ్లుగా అడ్డుకుంటూ మాదిగలను మాదిగ ఉపకులాలను, వంచనకు గురి చేస్తున్న వ్యక్తులు తెలుగు రాష్ట్రాల నుండి వెంకటస్వామి కుటుంబీకులేనని, ఆయన అన్నారు. ఆనాడు వర్గీకరణను అడ్డుకోవడానికి తెరవెనక నుండి పనిచేసి, ఈనాడు మాత్రం అధికారికంగానే వెంకటస్వామి కుటుంబం అయిన మాల సామాజిక వర్గం ఏబిసిడి వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాదిగలను మాదిగ ఉపకులాలను, మోసం చేయాలని చూస్తున్నారని ఆయన తెలిపారు. రాజకీయ అండదండలతో మాదిగల మాదిగ ఉపకులాలను మోసం చేయాలని చూస్తున్న దళితులలో కుబేరుడుగా ఉన్న వెంకటస్వామి, కుటుంబం, వారి డబ్బు బలంతో రాజకీయ పలుకుబడితో, ఆగస్టు 1, 2024న సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణను సమర్థిస్తూ, తీర్పు వెలువరిస్తే, మాల సామాజిక వర్గానికి చెందినవారు, వర్గీకరణకు అడ్డుపడాలని చూస్తున్నారని, దానిలో భాగంగానే, సభలు సమావేశాలు నిర్వహిస్తూ, వెంకట స్వామి కుటుంబం, మాదిగలకు , ఉపకులాలకు, రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. కావున, మాదిగల ఆయుధమైన డప్పు వాయిద్యాన్ని, ప్రపంచానికి, చాటి చెప్పే విధంగా మన ఆకాంక్షను, ఫిబ్రవరి 7 హైదరాబాద్ నగరంలో లక్ష డప్పులు వేల గొంతుల, తో వినిపించవలసిన ఆవశ్యకత ఉన్నదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కావున మాదిగ సోదరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యేటప్పుడు ప్రతి ఒక్కరు డప్పు వాయిద్యంతో హైదరాబాద్ కు చేరుకొని, మాదిగల సత్తాను, రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రపంచానికి తెలిసే విధంగా, ఆ శబ్దాన్ని వినిపించాలని, ఆయన ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, మాదిగ కళాకారుల రాష్ట్ర కోఆర్డినేటర్ పాటమ్మ రాంబాబు తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాదిగ మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ మాదిగ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య మాదిగ ఎం ఈ ఎఫ్ నాయకులు మాంకాళి బుచ్చయ్య మాదిగ, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల రమేష్ మాదిగ, కళాకారుల ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ బరిగల బాబు ఎమ్మార్పీఎస్ నాయకులు వెల్తూరి పూర్ణచందర్ మాదిగ రాయిశెట్టి ఉపేందర్ మాదిగ రాయిశెట్టి వెంకన్న మాదిగ వేల్పుల వెంకన్న మాదిగ ఈనెపల్లి శ్రీనివాస్ మాదిగ వేల్పుల మహేష్ మాదిగ గాదె కృష్ణ మాదిగ గుండాల రంజిత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలి.

**అదిలాబాద్ జనవరి 17 (వార్తా ప్రభ).** ఇటీవల షార్ట్ సర్క్యూట్ లో పట్టణానికి చెందిన కదరపు సంటన్న లాండ్రి షాప్ పూర్తిగా దగ్నమైంది.ఈ మేరకు బాధితుడికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షు ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన భాదతుడిని ప్రభుత్వము ఆదుకోవాలని కోరారు.సభ్యులు సంతోష్,ప్రశాంత్, రాజు,నవీన్ తదితరులు ఉన్నారు.

# సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టండి...

**● అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయండి.. ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



**విజయవాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాల సాధనకు చేపట్టిన చర్యలపై శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, డ్వామా, కో%-%ఆపరేటివ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు దిశ నిర్ధేశం చేయడం జరిగిందన్నారు. సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిపేందుకు అధికారులు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశానికి వెన్నెముకైన రైతాంగం అభివృద్ధి చెందితే మిగిలిన రంగాలు మరింత అభివృద్ధి చేందే అవకాశం ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయం పై రైతులలో మరింత అవగాహన కల్పించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబాడులు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడకం తగ్గించి పచ్చిరెట్ట ఎరువులు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా భూ సారం పెరుగుతుందన్నారు. రైతుల కోసం నిర్వహించే పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన అధికారులు సిబ్బంది బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సందేహాలను నివృత్తి చేయడంలో వ్యవసాయంలో చేపట్టాల్సిన మెలుకువలను వివరించి ఆదాయ మార్గలను పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 131 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉండగా కేవలం 69 సంఘాలను మాత్రమే ఎరువులు పురుగు మందులను విక్రయిస్తున్నాయని మిగిలిన వాటిలో విక్రయాలు నిర్వహించి రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన వరి, మినుము, మొక్కజొన్న వంటి విత్తనాలు సిద్దంగా ఉంచాలన్నారు. మామిడి, జామ, నిమ్మ, సపోటా వంటి ఫలసాయపు పంటలను చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని, కాంట్రాక్ట్ ఫార్మింగ్ పద్దతి అమలు పై అవకాశాలను పరిశీలించాలన్నారు. పశు గనణ కార్యక్రమాన్ని పిబ్రవరి మాసంతరంలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి హామి పథకం కింద జిల్లాలో 475 మిని గోకులాల షెడ్ల నిర్మాణం చేపట్టాలనే లక్ష్యాం కాగా 523 నిర్మాణాలను చేపట్టి 335 నిర్మాణాలను పూర్తి చేయడం అభినందనీయమని రైతులు కోరిన చోట షెడ్ల నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బ్రీడ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం ద్వారా ఆడ దూడల సంతతిని పెంచే కార్యక్రమంపై మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామి పథకం ద్వారా పశుగ్రాసం పెంపకాన్ని చేపట్టి రైతులకు పశుగ్రాసాన్ని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాల సాదనలో అధికారుల సమిష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.యం.ఎఫ్ విజయకుమారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి దివాకర్ బాబు జిల్లా మార్క్ ఫెడ్ అధికారి కె. నాగమల్లిక, జిల్లా మార్కెటింగ్ అధికారి మంగమ్మ జిల్లా కో%-%ఆపరేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, మత్స్య శాఖ అధికారి చక్రాణి తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వైసిపి నాయకులు..



**ఆగిరిపల్లి,జనవరి 17 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం లోని, నూగొండపల్లి గ్రామ వైఎస్ఆర్‌సీపీ నాయకుడు కందుల. శ్రీనివాసరావు తల్లి 80 సంవత్సరాలు పైబడిన కందుల మాణిక్యమ్మా శుక్రవారం ఉదయం మరణించకగా.. భౌతికకాయాని సందర్శించి పూలదండలతో నివారుళునర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని తెలియజేసిన ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, వైఎస్ఆర్ సీపీ ఆగిరిపల్లి మండలాధ్యక్షుడు బెజవాడ రాంబాబు, బెజవాడ హర్ష, తోటపల్లి గ్రామ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పామర్తి.శివ, నూగొండపల్లి గ్రామ సర్పంచ్ కందుల మల్లేశ్వరి విక్రం, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు కందుల శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఘనంగా ఇమామ్ అలీ 1425 జన్మదిన గందోత్సవం



**అమలాపురం,జనవరి 17 (వార్తాప్రభ) :** షియా ముస్లింల ఆరాధ్య దైవ దూత మహమ్మద్ ప్రవక్త తమ్ముడైన ఇమామ్ అలీ పుట్టిన రోజు పురస్కరించుకుని అమలాపురంలో షియా ముస్లింలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ముజాఫర్ సందు 12వ వార్డులో గల ఆస్తానే అబ్బాస్ ఏ పంజాకు చేరుకుని అక్కడి నుండి భారీ ర్యాలీగా ముస్లిం వీధి,ఖాజా బాబా దర్గా,తటవర్తి వారి వీధి,ముమ్మిడివరం గేటు,మీదుగా అలీ కరీముల్లా షా దర్గాకు భక్తి గీతాలు పాడుతూ నారే హైదరి నినాదాలు చేస్తూ ప్రజలందరూ గంధోత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు క్రీ.శ 600 సంవత్సరంలో మార్చి 21వ తారీఖున ఇమామ్ అలి జననం సౌదీ అరేబియాలోని మక్కా నగరంలో కాబాలో జరిగింది ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రతి పల్లె పట్టణాలలో ముస్లింలు ఆనంద ఉత్సవాలు జరుపుకుంటూ అందరికీ ప్రసాద వితరణ చేస్తూ రాబోయే కాలంలో ప్రపంచ శాంతి కొరకై దేవుని ప్రార్థించారు. దేశ సుభిక్షానికి అందరూ క్షేమంగా ,ఆరోగ్యంగా ఉండాలని ఆర్థికంగా బలపడాలని ఆ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమాలు పంజా ధర్మకర్త మహమ్మద్ నిసార్ హుస్సేన్, కార్యదర్శి కర్రర్ హుస్సేన్ ,పర్యవేక్షణలో జరిగాయి.

## ఘనంగా ఆచార్య యార్లగడ్డ విరచిత "సమరశీల ధీర వనిత కమలా హారిస్" పుస్తకావిష్కరణ

**● త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా నేడు లోక్ నాయక్ పురస్కారాలు**



**విశాఖపట్టణం,జనవరి 17 (వార్తాప్రభ) :** విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షులు, పద్మ భూషణ్ , ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ విరచిత సమ-రశీల ధీర వనిత కమలా హారిస్ పుస్తకాన్ని విశాఖపట్నం లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మాజీ మేయర్ రాజన రమణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణి మాట్లాడుతూ మహిళలు సమాజ పురోగతికి నిత్య నూతనంగా మార్గనిర్దేశం చేస్తారని చెప్పారు. "మహిళలు సమాజ పురోగతికి మూలస్తంభాలు. వారి శాంతియుత నిబద్ధత సమాజాలను పునరుత్థానపరుస్తుంది, ప్రపంచానికి శక్తివంతమైన ఆదర్శంగా నిలుస్తుంది," అని ఆమె పేర్కొన్నారు. సమరశీల ధీర వనిత కమలా హారిస్ పుస్తకాన్ని తొలి కాపీని ప్రముఖ పారిశ్రామికవేత్త పోర్టు బ్రహ్మానందం స్వీకరించారు. ఆయన పుస్తకంలోని విషయాలను ప్రశంసిస్తూ, మహిళలు అనేక అడ్డంకులను అధిగమించి, భవిష్యత్తు తరాల కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ పుస్తక రచన ప్రేరణ గురించి వివరిస్తూ "కమలా హారిస్ ధైర్యం, నిర్ణయం, సమానత్వం కోసం నిబద్ధతను ప్రతిబింబిస్తారు," అని అన్నారు. ఈ పుస్తకం కమలా హారిస్ యొక్క రాజకీయ జీవితాన్ని మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా మహిళల నాయకత్వం, వారి సాంఘిక పరివర్తన పై ఉన్న ప్రభావాన్ని చూడడానికి కూడా అవకాసం కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం మహిళల సాధికారత, సాంఘిక న్యాయం పై చర్చించే ఒక ఉత్తేజకరమైన వేదికగా నిలుస్తుందని వివరించారు,

**ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నేడు లోకనాయక్ ఫౌండేషన్ పురస్కారాలు:** పుస్తకావిష్కరణ అనంతరం ఆచార్య యార్లగడ్డ లోక్ నాయక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమాజ సేవా కార్యక్రమాల గురించి చెప్పారు. ఈ సంస్థ సాంఘిక న్యాయం కోసం పనిచేస్తున్న వారికి గుర్తింపు ఇవ్వడానికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి ఏడాది జనవరి 18న, ఫౌండేషన్ "ఎన్.టి. రామారావు" వారసత్వాన్ని గుర్తించి, వారి సాంఘిక న్యాయ పోరాటాన్ని పురస్కరించుకుని సమాజం లోని నాయకులను సత్కరిస్తోందన్నారు. ఎన్.టి. రామారావు నాయకత్వం మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని, లోక్ నాయక్ ఫౌండేషన్ ఈ వారసత్వాన్ని కొనసాగించడానికి కృషి చేస్తోందని వైఎల్ పి తెలిపారు. మరోవైపు ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వరరావు శతాబ్ది ఉత్సవాలు రేపు ముగియబోతున్నాయన్నారు. రాజన రమణి, పోర్టు బ్రహ్మానందం సైతం సాంఘిక మార్పు కోసం కృషి చేస్తున్న వారిని గుర్తించడంవల్ల సమాజంలో చైతన్యం పెరుగుతుందని తెలిపారు. శనివారం సాయంత్రం 6గంటలకు ఆంధ్రా విశ్వవిద్యాలయం అసెంబ్లీ హాల్‌లో నిర్వహించే లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమానికి త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేన రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు



**కాకినాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** ఈ నెల 26న కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో జరగనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరు కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ సన్నాహక ఏర్పాట్లపై జిల్లా అధికారులతో ఆయన జాయింట్ కలెక్టరు రాహుల్ మీనాతో కలిసి సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు షాన్ మోహన్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ ఉదయం 9గంటలకు కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు,ప్రజలు పాల్గొననున్న దృష్ట్యా పటిష్టమైన బందో బస్తుతో పాటు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలకు హాజరయ్యే ప్రముఖులతో పాటు ప్రతి ఒక్కరికీ తగిన సీటింగ్ ఏర్పాట్లు,ఇతర అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు పేరేడ్ ప్రాంగణంలో తగిన త్రాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, భారీ కేడింగ్,ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. వివిధ శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ముందు డీఆర్వో జె.వెంకటరావు వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివరించారు.వాటిలో ముఖ్యంగా పోలీసు శాఖ తరపున పోలీసు పేరేడ్ గ్రౌండ్ లోపల వెలుపల చేపట్టవలసిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లపై సూచనలు జారీ చేశారు.సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ముఖ్య అతిథి వారి గణతంత్ర దినోత్సవ సందేశం తయారీ, ప్రచురణతో పాటు సరిపడిన ప్రతులు సిద్ధం చేసి అందరికీ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పటిష్టమైన పబ్లిక్ అడ్రస్ సిస్టం, మీడియా లైవ్ కవరేజ్ నిమిత్తం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వివిధ శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు.అదే విధంగా ప్రధాన వేదిక అలంకరణ ఇతర ఏర్పాట్లు సహా స్టేడియంలో ఇతర వసతులపై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్, కాకినాడ రూరల్ తహశీల్దార్లను ఆదేశించారు.వివిధ శాఖలవారీగా చేయాల్సిన ఏర్పాట్లపై సకాలంలో తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్.శ్రీనివాస రావు,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యసహాయకుల తొలగింపు బాధాకరం!

**● శాసనమండలి సీనియర్ సభ్యులు లక్ష్మణరావు ఆవేదన ● పరిస్థితి వివరించిన కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్**




**విజయవాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వందలాది మంది ఆరోగ్యసహాయకులను ఒక్కసారిగా రోడ్డు మీద పడేయడం పట్ల శాసనమండలి సీనియర్ సభ్యులు కే.ఎస్.లక్ష్మణరావు ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం తనను కలిసిన వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులతో ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడారు. ఈ తొలగింపుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ ఎమ్మెల్సీ కి తెలియజేస్తూ, హైకోర్టు తీర్పు మేరకు వైద్య ఆరోగ్య శాఖలోని ఆరోగ్యసహాయకులను తొలగించినా, ఆ ఉద్యోగులను మెరిట్ విధానంలో పునర్నియమించాలని అదే హైకోర్టు చెప్పిందన్నారు. అయినప్పటికీ నేటికీ వీరిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోలేదని ప్రసాద్ చెప్పారు. ఉద్యోగులను తొలగించి నలభై రోజులు దాటిపోతున్న తిరిగి ఉద్యోగాలోకి రాకపోవడంతో ఉద్యోగాలు కోల్పోయిన 50 ఏళ్ల వయస్సులోని వారంతా తీవ్ర ఆందోళనలు, వత్తుడులకు లోనై హఠాన్మరణాలకు, ఆసుపత్రుల పాలవుతున్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు వైద్య ఆరోగ్య శాఖకు వెన్నుముక లాంటి ఆరోగ్యసహాయకుల తొలగింపు ఎంతో బాధాకారమని, తక్షణమే వీరిని తిరిగి విధుల్లోకి తీసుకునేలా తాను ప్రభుత్వం తోనూ, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతోనూ స్వయంగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు.

## రహదారి భద్రతపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలి: ఉప రవాణా కమిషనర్ కె.శ్రీధర్



**కాకినాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** రహదారులపై ప్రయాణం చేసే క్రమంలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆమేరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కాకినాడ జిల్లా ఉప రవాణా కమిషనర్ శ్రీధర్ అన్నారు.శుక్రవారం ఉప రవాణా శాఖ కార్యాలయంలో "జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు - 2025" రహదారి ప్రచారం శ్రద్ధ వహించండి అనే అంశంపై జిల్లా లారీ యూనియన్ అసోసియేషన్,ఏపీఎస్ ఆర్టీసీ,ప్రయివేటు డ్రైవింగ్ స్కూల్ శిక్షణ యాజమాన్యాలు,ఆటో డ్రైవర్ల యూనియన్, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప రవాణా కమిషనర్ మాట్లాడుతూ, రహదారులపై ప్రయాణం చేసే ప్రతీఒక్కరికీ రహదారుల భద్రత పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం ద్వారా చైతన్యం తీసుకుని రావాలని సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నేపథ్యంలో కాకినాడ జిల్లాలో జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు రహదారి భధ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా య-ువతకు,ఆటో డ్రైవర్లకు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,సీటు బెల్టు,హెల్మెట్ ధారణ,అతివేగం, పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్ళడం,అధిక బరువు వేయడం వంటి అంశాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు,ప్రజల భాగస్వామ్యంతో నెల రోజుల పాటు జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలను జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా ప్రజల సహకారంతో ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎవి.పద్మావతి,మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్లు బి.మురళీకృష్ణ,ఎం.హరినాథ్ రెడ్డి, బి.లక్ష్మీ కిరణ్ , కాకినాడ లారీ యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాసరావు, శ్రీకాంత్ స్పీచ్ థెరపీ ఇనిస్టిట్యూట్,స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు బోడపాటి కాంతం తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం: ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,జనవరి 17 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గోపాల చెరువు వద్ద అదుపు తప్పి కాలవలో పడిపోయిన ట్రావెల్స్ టెంపో...ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శుక్రవారం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పరామర్శించి,మెరుగైన వైద్యం అందించాలని మెడికవర్ హాస్పిటల్ వైద్యులను కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున క్షతగాత్రులకు రూ.5 లక్షలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు ఎమ్మెల్యే నానాజీ ప్రకటించారు.

## క్రెడిట్ మొత్తం ప్రధాని మోదీకి దక్కుతుంది: నారా లోకేశ్

**● వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు రూ. 11,440 కోట్ల స్పెషల్ ప్యాకేజ్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ● మోదీ, నిర్మల, కుమారస్వామిలకు ధన్యవాదాలు తెలిపిన లోకేశ్**

**● ఎన్నికల హామీని చంద్రబాబు నిలుపుకున్నారని వ్యాఖ్య**



**విజయవాడ, జనవరి 17 (వార్తాప్రభ) :** వైజీగ్ స్టీల్ ప్లాంట్ పునర్వైభవం కోసం రూ. 11,440 కోట్ల స్పెషల్ ప్యాకేజీని ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మూతపడే స్థాయికి చేరుకున్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఆదుకుంటామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారని చెప్పారు. ప్లాంట్ కు పునర్వైభవం తెచ్చేందుకు సహకరించిన మోదీకి మొత్తం క్రెడిట్ దక్కుతుందని అన్నారు. ఈ ప్లాంట్ వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రలో కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని చెప్పారు. ఉక్కు రెక్కల ఆయుధాలతో ఏపీ సరికొత్త శిఖరాలకు ఎదుగుతుందని, లక్షల మంది జీవితాలను మార్చుతుందని అన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

**● రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయండి.. ● ఉప రవాణా అధికారి ఎ. మోహన్.**




**విజయవాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, రహదారి భద్రతా మాసోత్సవాల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసి రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉప రవాణాశాఖ అధికారి ఎ. మోహన్ తెలిపారు. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో పిబ్రవరి 15వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న రహదారి భద్రత మాసోత్సవాల నిర్వహణ పై రవాణా శాఖ ఉప రవాణా అధికారి ఎ. మోహన్ నగరంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతా పట్ల ప్రజలలో పూర్తి అవగాహన కల్పించడంతో పాటు మోటర్ వాహనాల చట్టాల గురించి వివరించేలా జిల్లాలో నెల రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రమాదాల నివారణకు రవాణా శాఖ ఆధ్వర్యంలో పోలీస్, వైద్య ఆరోగ్య, ఆర్అండ్‌బి, జాతీయ రహదారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సహకారంతో అనేక కార్యక్రమాలను చేపట్టడం ద్వారా కొంత మేరకు ప్రమదాలను నివారించగలుగుతున్నామన్నారు. పూర్తి స్థాయిలో ప్రమాదాలను అరికటేందుకు ప్రజలలో అవగాహన కల్పించడం కీలకమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సీట్ బెల్ట్ హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేశామన్నారు. ట్రాఫిక్ నిబంధలను పాటించని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటున్నామన్నారు, లారీ బస్సు డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో గత ఏడాది 1343 రోడు ప్రమాదాలు సంభవించగా 431 మంది మరణించడం జరిగిందని 1159 మంది క్షతగాత్రులయారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం డ్రైవింగ్ సమయంలో ఫోన్ మాట్లాడటం రోడ్డు ప్రమాదాలకు అధిక కారణాలు అయ్యాయన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ లకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేస్తున్నప్పటికి ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కల్పించేందుకు రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరాలు అవగాహన సదస్సులు, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కళాశాలు. పాఠశాలలో సదస్సులు నిర్వహించడంతో పాటు ప్రమాదాలకు గల కారణాలను తెలియజేస్తూ రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించి విద్యార్థులను చైతన్య వంతులను చేస్తున్నామన్నారు. వాహన దారులు చేసిన చిన్న చిన్న తపిదాల వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణాంగా వారి జీవితాలతో పాటు కుటుంబ సభ్యులు, ప్రాయాణీకుల జీవితాలు చిన్నాబిన్నమైన సంఘటనలను కళ్ళకు కట్టినట్టు తెలియజేస్తూ రూపొందించిన లగు చిత్రాలు, చాయ చిత్రాలు ప్రదర్శించడం ద్వారా డ్రైవర్ల ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చేందుకు మాసోత్సవాల ఎంతో దోహదపడుతాయన్నారు. జిల్లా యంత్రాంగం సహకారంతో పోలీస్, వైద్య ఆరోగ్య , ట్రాన్స్ పోర్ట్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, మోటర్ వాహనాల డీలర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రైవేట్ డ్రైవింగ్ శిక్షణా కళాశాల యాజమాన్యం భాగస్వామ్యంతో భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నట్లు మోహన్ తెలిపారు. అనంతరం రహదారి భద్రతా గుడ్ సమరిటన్ పై రూపొందించిన పోస్టర్లను రవాణా అధికారులు విడుదల చేశారు. ప్రాతికేయుల సమావేశంలో రవాణాశాఖ అధికారులు ఆర్. ప్రవీణ్, కె. వెంకటేశ్వరరావు, కె. శివరాం గౌడ్, సత్యన్నారాయణ, అబ్దుల్ సత్తార్, రవాణా ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం. రాజుబాబు, వీడు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వాసు తదితరులు పాల్గొన్నారు.

